

పేకాట పోలీసులపై సస్పెన్షన్
- పట్టుబడిన వెంటనే ప్రాథమిక విచారణ... బదిలీ
- సమగ్ర విచారణ అనంతరం ముగ్గురిపై సస్పెన్షన్ వేటు
- సత్తెనపల్లి కానిస్టేబుల్‌పై పల్నాడు ఎస్పీకి నివేదిక
- గాడి తప్పితే సహించేది లేదంటూ హెచ్చరిక

6

ఆ నలుగురికే.. పని

- సచివాలయాల్లో వారిపైనే భారం
- మిగిలిన ఉద్యోగులకు నామమాత్రం
- అస్తవ్యస్తంగా సచివాలయాల నిర్వహణ
- మా ఇష్టం.. ఎప్పుడైనా వస్తామన్నట్లుగా తీరు
- హేతుబద్ధీకరణ ప్రహసనం.. విధుల్లో గందరగోళం



వినుకొండ : కార్యాలయంలో కనిపించని సిబ్బంది

ఆంధ్రజ్యోతి పరిశీలన

(న్యూస్‌నెట్‌వర్క్ - ఆంధ్రజ్యోతి)

గత వైసీపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సచివాలయ వ్యవస్థ ప్రక్షాళన ప్రక్రియ అంతకంతకూ జటిలంగా మారుతోంది. ఉద్యోగుల సర్దుబాటు ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన హేతుబద్ధీకరణ ప్రక్రియ కొందరికి వరంగానూ, మరికొందరికి శాపంగానూ మారింది. ఆ నలుగురిపైనే పనిభారం అన్నట్లు ప్రక్రియ సాగింది. అదనపు సిబ్బందిగా ఉన్నారని గుర్తించిన మిగిలిన ఉద్యోగులకు నిర్దిష్టమైన విధులు లేకపోవడంతో వారు ఖాళీగా ఉండాల్సి వస్తోంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల్లో గ్రామ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, శానిటరీ సూపర్‌వైజర్ బాధ్యతలు నిర్వహించేవారికే పని ఉంటోంది. వార్డు సచివాలయాల్లో అడ్మిన్ సెక్రటరీ, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెస్ అసిస్టెంట్, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, శానిటరీ అసిస్టెంట్లకే నిర్దిష్టమైన విధులు ఉన్నాయి. మిగిలినవారి విధుల విషయంలో ఒకింత గందరగోళం నెలకొని ఉంది. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అడ్మిన్ కార్యదర్శులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మాత్రం బిజీ అయిపోయారు. రేషనలైజేషన్ పేరుతో వీరిలో కొందరిని మాతృశాఖ సహా పలు ఇతర శాఖలకు పంపించారు. ఆ కారణంగా ఆయా సచివాలయాల విధులు కూడా వీరిపై పడుతున్నాయి. సచివాలయాల్లో స్థానిక సంస్థలైన పంచాయతీ, మున్సిపాలిటీల అనుబంధ విధుల్లో ఉండేవారికి మాత్రమే పనులు ఉంటున్నాయి. మిగిలిన వారందరికీ ప్రత్యేక సందర్భాల్లో మినహా మిగిలిన సందర్భాల్లో పని ఉండడం లేదు. సచివాలయ సిబ్బందిలో కొంతమందికి ప్రభుత్వం సచివాలయాల విధులతో పాటు, మాతృశాఖల విధులను కూడా కేటాయించింది. ఇలా రెండు చోట్ల పనిచేయాల్సి వచ్చినవారు ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని విధులకు డుమ్మా కొడుతున్నారు. ఇలా రెండు చోట్ల (మిగతా 8వ పేజీలో)



మాచర్ల : వెల్దుర్తి మండలం మండాది సచివాలయ సిబ్బంది కోసం ఎదురుచూస్తున్న రైతులు

అక్రమ అంతస్తుల.. క్రమబద్ధీకరణ

బీపీఎస్ పునరుద్ధరణ

- ఆగస్టు 31 ముందు నిర్మించిన భవనాలకు వర్తింపు
- ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం
- బిల్డర్లకు ఊరట.. పురాలకు కాసుల వర్షం

అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. బిల్డింగ్ పెనలైజేషన్ స్కీం (బీపీఎస్)ను పునరుద్ధరిస్తూ జీవో ఎంఎస్ నంబరు 225ను బుధవారం జారీ చేసింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన బీపీఎస్‌ను వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో నిలిపివేసింది. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గతంలో లేఅవుట్లు(ఎల్ఆర్ఎస్), ఇప్పుడు భవనాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. లైసెన్స్ ఇంజనీర్లు, బిల్డర్స్, నగర ప్రజలు తమ అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ కు మార్గం సుగమమైంది. బీపీఎస్ మునిసి పాలిటీలకు కాసుల వర్షం కురిపించ నుంది. రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం చేకూరనుంది.



ప్లాన్‌లు అతిక్రమించి నిర్మిస్తున్న భవనాలు

మురికి వాడలకు 50 శాతం రాయితీ

మురికి వాడల్లో నిబంధనలు అతిక్రమించిన నిర్మించిన భవనాలకు బీపీఎస్ అపరాధ రుసుం 50 శాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆయా ప్రాంతాల వారీగా ఉన్న మార్కెట్ విలువల ఆధారంగా అపరాధ రుసుం విధించబడుతుంది. భవనంలో ఎక్కడి వరకు అయితే.. అక్రమ నిర్మాణమో.. దాని వరకు మాత్రమే పెనాల్టీలు విధిస్తారు. మిగతా ప్రాంతాల్లో యథావిధిగానే ఫీజులు కొనసాగుతాయి.

నరసరావుపేట, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): నిబంధనల ప్రకారం ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీకి ముందు నిర్మాణం పూర్తయిన.. 1985 జనవరి ఒకటో తేదీ నుంచి నిర్మించిన భవనాలకు మాత్రమే బీపీఎస్ వర్తిస్తుంది. అంతకు ముందు నిర్మించిన భవనాలకు ఈ పథకం వర్తించదు. 1997కు ముందు నిర్మించిన భవనా లకు జరిమానా 25 శాతం తగ్గిస్తారు. భవనా లకు సంబంధించిన అన్ని రకాల డాక్యుమెం టేషన్, ఫొటోలు సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. గుంటూరు నగరపాలక సంస్థలో సుమారుగా పది వేలకు పైగా భవనాలు బీపీఎస్ కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. తద్వారా గుంటూరు నగరంలో రూ.60కోట్ల నుంచి రూ.70 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు వెల్లడించారు.

120 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలి

పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని మునిసి పాలిటీల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వేలాది భవనాలను క్రమబద్ధీకరించనున్నారు. అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు నోటిఫికేషన్ వెలుబడిన తేదీ నుంచి 120 రోజుల్లోగా తమ దరఖాస్తులను అందజేయాల్సి ఉంటుంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 'బీపీఎస్. జీవో వీ. ఇన్' వెబ్‌సైట్‌ను ప్రత్యేకంగా అందుబాటులోకి తెచ్చింది. కార్పొరేషన్, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, సీఆర్డీఏ పరిధిలోని భవనాలకు మాత్రమే బీపీఎస్ (మిగతా 8వ పేజీలో)



సీసీఐ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి, పక్కన ఎమ్మెల్యే పుల్లారావు, కలెక్టర్ కృతికా శుక్లా

సీసీఐ నిబంధనలు సడలించాలి

- రైతులకు ఇబ్బందిలేకుండా చూడాలి
- కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

నాదెండ్ల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు సీసీఐ నిబంధనలను సడలించి పత్తి మొత్తాన్ని కొనుగోలు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కలెక్టర్ కృతికాశుక్లా, ఎమ్మెల్యే పుల్లారావుతో కలసి బుధవారం మంత్రి గణపవరంలోని వెంకటకృష్ణ ఎంటర్‌ప్రైజెస్‌లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో చిలకలూరిపేటతో పాటు 11 ప్రాంతాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేస్తామన్నారు. పత్తి కొనుగోలు సమయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా సీసీఐ అధికారులు చొరవ చూపాలన్నారు. గడిచిన ఏడాది నల్లబర్లి పొగాకు అధిక దిగుబడి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో రెండు వందల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. మిగిలి ఉన్న పొగాకును కూడా కొనుగోలుకు ప్రయ త్నిస్తున్నా మన్నారు. ఈ ఏడాది బర్లి పొగాకు సాగును నిషేధించా మని, వ్యాపారుల మాటలు విని ఎవ్వరూ సాగు చేయవద్దన్నారు. మొక్కజొన్న కొనుగోలుకు కేం ద్రాల ఏర్పాటుపై వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడితో మాట్లాడామన్నారు. ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 28 వేల ఎకరాల్లో, జిల్లాలో 2.53 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేసిన రైతులు తుఫాన్‌తో తీవ్రంగా నష్టపోయా రన్నారు. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. శనగల ధర విషయంలో మంత్రి చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో మధు లత, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కరిముల్లా, కార్యదర్శి తిరుపతి రాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, బయ్యర్ రమేష్, అధికారులు ఉపేంద్ర, జగ్గారావు, నేతలు తోట రాజారమేష్, అచ్చయ్య, శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

పరీక్షల ఫీజులు సకాలంలో చెల్లించాలి



డీఈవో చంద్రకళ

నరసరావుపేట టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మార్చి 2026లో జరిగే ఎస్ ఎస్సీ, ఓపెన్ ఎస్ఎస్సీ, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఫీజులను విద్యార్థులు సకాలంలో చెల్లించాలని డీఈవో చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్, ఫయిల్ అయిన విద్యార్థులు షెడ్యూలు ప్రకారం ఫీజులు చెల్లించాలన్నారు. ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 13 నుంచి 25 వరకు, రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబరు 3 వరకు, రూ 200 ఆలస్య రుసుముతో డిసెంబరు 10 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 వరకు ఫీజులు చెల్లించవచ్చన్నారు. గడువు తేదీల్లో ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తే తదుపరి పని దినాన్ని గడువు తేదీగా పరిగణిస్తామన్నారు. బీఎస్ఈ డాట్ ఏపీ డాట్ జీవోవీ డాట్ ఇన్‌లో అందుబాటులో ఉన్న స్కూల్ లాగిన్ ద్వారా మాత్రమే విద్యార్థులు ఫీజులు చెల్లించాలన్నారు. ఫీజు చెల్లింపు తేదీలు ఎట్టి పరిస్థితుల్లో పొడిగింపబడదన్నారు. సర్వర్లో భారమైన ట్రాఫిక్ నివారించేందుకు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే ఫీజుల చెల్లించాలని ప్రధానోపాధ్యాయులకు డీఈవో సూచించారు. మాన్యువల్‌గా నామినల్ రోల్స్ సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. పరీక్ష ఫీజు దరఖాస్తు యూజర్ మాన్యువల్ స్పష్టంగా అందుబాటులో ఉందని తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు రూ.125, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125, మూడు సబ్జెక్టులకు రూ.110, వృత్తి విద్య విద్యార్థులు అదనంగా రూ.60, వయసు నిర్ధారణ రుసుం రూ.300 చెల్లించాలన్నారు.

సూర్యఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- కరెంట్ బిల్లుల భారం నుంచి ఉపశమనం
- అవగాహన సదస్సులో ట్రాన్స్‌కో ఎస్ఈ విజయ్‌కుమార్

శావల్యాపురం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇస్తోన్న పీఎం సూర్యఘర్ పథకాన్ని విద్యుత్ వినియోగదారులంతా సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఈ విజయ్‌కుమార్ తెలిపారు. శావల్యాపురం సబ్ స్టేషన్‌లో విద్యుత్ సిబ్బందికి, సోలార్ వెండార్స్‌కి సూర్యఘర్‌పై బుధవారం ఎస్ఈ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుతో కరెంటు బిల్లుల భారం నుంచి వినియోగదారులకు ఉపశమనం కలుగుతుందన్నారు. అధికారులు, సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి విద్యుత్ వినియోగదారులకు సూర్యఘర్ పథకం ఉపయోగాలు, ప్రభుత్వ రాయితీలు, బ్యాంక్ రుణాల గురించి వివరించి అందరూ సోలార్ ఫలకాలు ఏర్పాటు చేసుకునేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 178 ఏజెన్సీలు సోలార్ ప్యానళ్లను ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం 1161 మంది సూర్యఘర్ పథకం ద్వారా లబ్ధి పొందారన్నారు. నెలాఖరుకు మరో 990 మంది సోలార్ ఫలకాలు ఏర్పాటు చేసుకునేలా కృషి చేయాలన్నారు. స్మార్ట్‌మీటర్లతో బిల్లులు ఎక్కువగా వస్తున్నాయన్న ఫిర్యాదుల్లో వాస్తవం లేదని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 10 చెక్‌మీటర్లు ఏర్పాటు చేసి తనిఖీ చేస్తున్నామన్నారు. త్వరలో జిల్లా అంతటా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. విద్యుత్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించాలన్నారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండలంలోని కారుమంచి, వేల్పూరు సబ్ స్టేషన్లను సందర్శించారు. ఈఈ చేజర్ల రాంబొట్లు, ఏడీఏ భవనం వెంకటేశ్వరరెడ్డి, ఏఈ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యఘర్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్

ప్రకృతి సాగుతో నాణ్యమైన దిగుబడులు

ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర అధికారి మదనమోహన్

ఈపూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర అధికారి మదనమోహన్ తెలిపారు. ఈపూరులో నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫామింగ్ కార్యక్రమంలో భాగంగా ఐదు రోజుల శిక్షణలో భాగంగా మూడో రోజు బుధవారం ఈపూరులోని దారా ప్రకాష్‌రావు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మదనమోహన్ మాట్లాడుతూ విచ్చలవిడిగా రసాయన ఎరువుల వినియోగంతో నైట్రస్‌ఆక్సైడ్, మీథేన్ వాయువులు గాలిలో కలిసి భూవాతావరణం వేడెక్కుతుందన్నారు. భూమిలో ఉన్న సూక్ష్మ జీవులు నశిస్తాయని, దీంతో భూమిలో కర్బన శాతం తగ్గి భూమి నిస్సారమవుతుందన్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి మాట్లాడుతూ వరిలో కూడా అంతర పంటలు సాగు చేసుకోవచ్చని చెప్పారు. ఆత్మ పీడీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఈపూరు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రాములు బాయ్, ఏడీఏ రవికుమార్, ఏవో రామారావు, రైతులు పాల్గొన్నారు.

ఈపూరులో ప్రకృతి వ్యవసాయంతో సాగు చేస్తున్న పొలాలను పరిశీలిస్తున్న అధికారులు





గురజాల : నూతన గృహ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని



సత్తెనపల్లి : మహిళకు గృహ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కన్నా



చిలకలూరిపేట: పత్రాలను అందచేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కలెక్టర్ కృతికా శుక్లా



మాచర్ల : గృహ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

వేడుకగా గృహప్రవేశాలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసి వారి సొంతింటి కల నెరవేర్చే దిశగా గతంలోనే ప్రభుత్వం కార్యాచరణ రూపొందించగా బుధవారం ఆయా లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు వేడుకగా జరిగాయి. జిల్లాలో 11,200 ఇళ్లు పూర్తి చేశారు. ఈ క్రమంలో చిలకలూరిపేటలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ కృతికాశుక్లా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించారు. సత్తెనపల్లిలోని 31వ వార్డులో ప్రధానమంత్రి ఆవాజ్ యోజన గృహాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. మాచర్లలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గురజాలలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు లబ్ధిదారులకు నూతన గృహ మంజూరు పత్రాలను అందజేశారు.

- (చిలకలూరిపేట, మాచర్ల, గురజాలటౌన్, ఆంధ్రజ్యోతి)

తేమ శాతం సడలింపునకు సీసీఐని కోరుతాం

● మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత



పత్తిలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న డైరెక్టర్ ఎం.విజయ సునీత

సత్తెనపల్లి రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 30 సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 62 జిన్నింగ్ మిల్లులను గుర్తించి వీటి ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఎం.విజయ సునీత అన్నారు. పట్టణంలోని అమరావతి మేజరు కాలువ పక్కన గల లక్ష్మీ కాటన్ ట్రేడ్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2025 - 26 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగులో ఉందన్నారు. ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా వేశామని తెలిపారు. డిసెంబరు నాటికి రాష్ట్రంలోని అన్ని చోట్ల పత్తి కొనుగోళ్లు వేగంగా జరుగుతాయన్నారు. ప్రభుత్వం క్వింటాల్ పత్తి మద్దతు ధర రూ.8,110 ప్రకటించిందని, తేమ శాతం ఎనిమిది ఉంటే మద్దతు ధర లభిస్తుందన్నారు. ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉంటే మద్దతు ధర తగ్గుతుందన్నారు. బ్యాగ్‌లలో పత్తిని తేవద్దని రైతులకు సూచించారు. మొంథా తుఫాన్ వల్ల పత్తిలో తేమ శాతం పెరిగే అవకాశం ఉందని సంబంధిత శాఖ మంత్రికి తెలియజేశామన్నారు. మంత్రి ద్వారా సీఎంకు, సీఎం నుంచి సీసీఐ అధికారులకు విషయాన్ని వివరించి సడలింపులు ఇవ్వాలని కోరతామన్నారు. పత్తి కొన్న వారంలోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని విజయ సునీత తెలిపారు. ముందుగా ఆమె కొనుగోలు కేంద్రంలోని పత్తిలో తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం మండలంలోని నందిగామ వద్ద పత్తి పంటను పరిశీలించారు. ఆర్‌ఎస్కేలో కపాస్ కిసాన్ యాప్, సీఎం యాప్‌లలో రైతుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. జేడీ కె.శ్రీనివాసరావు, డీడీ దివాకర్, సత్తెనపల్లి ఏఎంసీ కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి, ఏడీ బి.సుబ్బారెడ్డి, ఏఈవో వై ఏసోబు తదితరులు ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ తాగునీరు

● కలెక్టర్ కృతికా శుక్లా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జల జీవన్ మిషన్, స్వచ్ఛభారత్ మిషన్, నీటి విడుదల, శానిటేషన్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీరు, పారిశుద్ధ్య మిషన్ కమిటీ, వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు అనుమతులు త్వరితగతిని పూర్తిచేయాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొళాయి కనెక్షన్ లేని ఇళ్లను గుర్తించి, కనెక్షన్లు ఇవ్వాలని సూచించారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 1.865 టీఎంసీల నీటి కేటాయింపుల కోసం.. నీటిపారుదల శాఖ వ్యవసాయశాఖను సమన్వయం చేసుకోవాలన్నారు. సేవింగ్స్ చూపెట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద రాష్ట్రానికి కేటాయించిన 132 టీఎంసీలలో పర్మిషన్ అనుమతులు వచ్చేవిధంగా పనిచేయాలని మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జ్యోతిబసు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారి చంద్రశేఖర్, డీపీఓ నాగేశ్వరరావు నాయక్, డీఈఓ చంద్రకళ, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, గ్రౌండ్ వాటర్ అధికారి రామ్ బాలాజీరెడ్డి, జాయింట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ ఏం.జగ్గారావు, జిల్లా ఆర్‌అండ్‌బీ అధికారి గీతారాణి, అగ్నిమాపక దళ అధికారి శ్రీధర్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	122, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

15 నుంచి అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు

వినుకొండటౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో అండర్ -19 అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17వ తేదీ వరకు సాయంత్రం 5గంటల నుంచి ఫ్లడ్ లైట్ల వెలుతురులో పోటీలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని, ప్రత్యేకంగా గ్యాలరీని ఏర్పాటు చేసి ఒకేసారి 800 మంది కూర్చొని ఈ పోటీలను తిలకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థుల నుంచి రాష్ట్రస్థాయి జట్టును ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పోటీలకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పర్యవేక్షిస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు.

అమానుషం.. ప్రాణాపాయ స్థితిలో యువకుడు

వినుకొండటౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): తనను చూసి ఉమ్మేశాడంటూ.. ఓ యువకుడిపై కొందరు యువకులు అమానుషంగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల మేరకు.. ఈ నెల 10న పట్టణంలోని వెల్లటూరు రోడ్డు సమీపంలో ఓబయ్య కాలనీలో నివాసం ఉంటున్న రాంబాబు ఇంటి బయట నిల్చొని ఉన్నాడు. అతను ఉమ్మేయగా.. అదే సమయంలో రోడ్డుపై వెళ్తున్న మరియబాబు నన్ను చూసి ఉమ్ముతావా అంటూ ఘర్షణకు దిగాడు. ఈ నేపథ్యంలో మరియబాబు తన బంధువులకు సమాచారం అందించడంతో రాంబాబును ఇష్టం వచ్చినట్లు గుండెపై, కడుపులో గుద్దడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వినుకొండలో ప్రాథమిక చికిత్స అనంతరం అతను గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. రాంబాబు పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. జరిగిన ఘటనపై పట్టణ సీఐ ప్రభాకర్ ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆ నలుగురికే పని

(5వ పేజీ తరువాయి)

విధుల్లో ఉండే ఉద్యోగుల్లో పలువురు అక్కడ ఉన్నామని చెప్పి ఇక్కడ, ఇక్కడ ఉన్నామని చెప్పి అక్కడ విధులకు గైర్హాజరవుతున్నారు.

పట్టని సమయపాలన

జిల్లాలో సచివాలయ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నట్లు ఆంధ్రజ్యోతి పరిశీలనలో తేలింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని అందరికీ తెలిసినా ఎవరూ పట్టించుకోవడంలేదు. సిబ్బంది అందుబాటులో ఉండక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది ఎవరిష్టం వచ్చినట్లు వారు వస్తున్నారు.. పోతు న్నారు. నరసరావుపేట మండలంలో గ్రామ సచివాల యాల్లో 212 మందిలో సోమవారం ఒక్కరోజే 83 మంది సెలవు పెట్టారు. దీంతో వివిధ రకాల పనులపై వచ్చే వారు వెనుతిరిగి వెళ్ళిపో యారు. వినుకొండలోని శాలివాహన సచివాలయంలో కొంతమంది విధుల్లో ఉన్నప్ప టికీ మరికొందరు గైర్హాజరై నట్లు ఆంధ్రజ్యోతి పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. వినుకొండ మండలం లోని పెద్దకంచర్ల సచివాలయం లో ఉదయం 11 గంటల సమయంలో కూడా ఇద్దరు సిబ్బంది మాత్రమే రాగా మిగి లిన వారు లేకపోవడంతో ప్రజలు వెనుతిరిగి వెళ్లారు. శావల్యాపురం పరిధిలోని సచి వాయాల్లో డిజిటల్ అసిస్టెం ట్‌ల కొరత ఎక్కువగా ఉంది. క్లస్టర్‌లలో కొంతమంది, మిగి లిన సచివాలయాల్లో మరికొం దరిని విధుల్లో నియమించ డంతో ఎవరెక్కడ ఉంటారో తెలియక ప్రజల్లో అయోమయం నెలకొంది. మాచ ర్ల పట్టణ పరిధిలో శుద్ధగుంత ల సచివాలయంలో ఆరుగు రుకి ఇద్దరు మాత్రమే విధుల్లో ఉన్నారు. వెల్దుర్తి మండలంలో ని మండాది సచివాలయంలో ఉదయం 10.45 గంటలకు ఒ క్క వీఆర్వో మాత్రమే విధుల కు హాజరయ్యారు. మిగతా కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చా యి. డిజిటల్ అసిస్టెంట్ గది తాళాలు కూడా తీయలేదు. మండల పరిధిలో 95 మంది సిబ్బందిలో ఉదయం 11.41 గంటలకు 38 మంది మాత్ర మే బయోమెట్రిక్ హాజరు వే శారు. విజయపురిసౌత్ - 2లో ఆరుగురుకు గాను ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. సచి వాలయం - 1 లో ఐదుగురు ఉండాల్సి ఉండగా ఒకరు మా త్రమే విధులకు హాజరయ్యా రు. కారంపూడి మండలంలో వీఆర్వోలు, సర్వే ఉద్యోగులు బయోమెట్రిక్ నమోదు చేయలేదు.

ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము : 3/2 బ్రాడీపేట, గుంటూరు-522002.
నరసరావుపేట బ్రాంచి, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601.

స్థిరాస్తి స్వాధీనపు ప్రకటన
(Appendix-IV) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) చట్టం 2002, రూల్ 8(1) ప్రకారము

లోన్ నెం: TLSME/00123020100027 & TLSME/00123020100077

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం - 2002, **ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, నరసరావుపేట బ్రాంచి, నరసరావుపేట వారి అధీకృత అధికారి** అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం 2002 యొక్క రూల్ 3 తో చదువుకోవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత మరియు ఆస్తి యజమాని అయిన శ్రీ గాండ్ల కాశయ్య, తండ్రి : శ్రీ ఛాయలు గారు మరియు సహపూచీదారు అయిన శ్రీమతి గాండ్ల శివ కుమారి, భర్త : శ్రీ గాండ్ల కాశయ్య,** చిరునామా : డోర్ నెం.16-5-15, నిమ్మతోట, మహాలక్ష్మమ్మ టెంపుల్, నరసరావుపేట-522601 గారు సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీ చెల్లించవలసిందిగా **ది.01-08-2025** న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు, కో-ఆబ్లిగెంట్లు **సొమ్ముని సదరు సమయము లోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలు, హామీదారులు, కో-ఆబ్లిగెంట్, తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందు మూలముగా ప్రకటించునది ఏమనగా** సదరు నిబంధన లోని నిబంధనలు 8(1) తో చుదువుకోవలసిన సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు **ది.10-11-2025** న ఆస్తులను **స్వాధీనము (లాంఛనప్రాయంగా)** చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీతలు/ కో-ఆబ్లిగెంట్లు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైన బ్యాంకు వారి బకాయి మొత్తముకు మరియు వాటిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు, **ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, నరసరావుపేట బ్రాంచి, నరసరావుపేట** వారి చార్జీకి లోబడి ఉంటాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం - 2002, సెక్షన్ 13(8) యొక్క నిబంధన ప్రకారం ఋణగ్రహీత మరియు ఆస్తి యజమాని ఋణగ్రహీతలు/ కో- ఆబ్లిగెంట్లు/ తనఖాదారులు తమ **తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుటపై శ్రద్ధ వహించవలెను.**

1) డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తము లోను నెం.001230201000027కి ది.31-07-2025 నాటికి రూ.17,11,280/- (అక్షరాలా పదిహేడు లక్షల పదకొండు వేల రెండు వందల ఎనభై రూపాయలు మాత్రమే) మరియు ది.01-08-2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
2) ప్రస్తుత బకాయి మొత్తము లోను నెం.001230201000027కి ది.31-10-2025 నాటికి రూ.17,01,346/- (అక్షరాలా పదిహేడు లక్షల ఒక్క వెయ్యి మూడు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు ది.01-11-2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
3) డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తము లోను నెం.001230201000077కి ది.31-07- [illegible]
4) [illegible]
5) [illegible]
6) [illegible]

[illegible]

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి, చెన్నై, తేది : 9-11-2022, సి.పి. నెం. 69-76 ఆఫ్ 2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన **జోనల్ ఆఫీస్ చిరునామా :** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034. **మరియు బ్రాంచి ఆఫీస్ నరసరావుపేట** వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము. ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.
చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	**1) విజయ రాజ కుమార్ కడియాల,** తండ్రి : అబ్బయ్య, డి.నెం. 4, యల్లమంద గ్రామం, నరసరావుపేట (మం), గుంటూరు జిల్లా - 522601. **2) కడియాల సుజాత,** భర్త : విజయ రాజ కుమార్, డి.నెం. 4, యల్లమంద గ్రామం, నరసరావుపేట (మం), గుంటూరు జిల్లా - 522601. **3) కడియాల అంజమ్మ,** భర్త : అబ్బయ్య, డి.నెం. 4, యల్లమంద గ్రామం, నరసరావుపేట (మం), గుంటూరు జిల్లా - 522601. **4) గుంటుపల్లి శ్రీనివాసరావు,** తండ్రి : నాగభూషణం, డి.నెం. 4-118, కొర్నెపాడు (గ్రా), వట్టిచెరుకూరు (మం), గుంటూరు జిల్లా - 522017.	07-01-2024 / Rs. 18,00,000/-	25-10-2025 / రూ. 32,57,400/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **NARP1TF2306290004**		
	షెడ్యూల్ ఆస్తులు శ్రీ కడియాల అంజమ్మ గారికి చెందినవి : పల్నాడు జిల్లా, (పూర్వపు గుంటూరు జిల్లా), నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట మండలం, యల్లమంద గ్రామ పంచాయితీ ఏరియా, యల్లమంద గ్రామం, డి.నెం. 794 వద్ద ఎకరా 9.57 సెంట్లు అందలి 92.66 చ॥గ॥లు లేదా 77.83 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ దానికి చెందిన డోర్ నెం. 1-52 మరియు అసెస్ట్ నెం. 52. **హద్దులు : తూర్పు :** బజారు - 14.4 అ॥లు, **పడమర :** నల్లపనేని వెంకటేశ్వర్లు గారి స్థలము. సొంత గోడ - 14 అ॥లు, **ఉత్తరం :** గుమ్మడి కోటేశ్వరరావు గారి వారసందు మరియు ఈ ఆస్తి - 59 అ॥లు, **దక్షిణం :** చెలిచీమల సుబ్బారావు గారి ఇల్లు. జాయింట్ వాల్ - 58.9 అ॥లు. పై సరిహద్దుల మధ్య 92.66 చ॥గ॥లు లేదా 77.83 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ దానికి చెందిన డోర్ నెం. 1-52 మరియు అసెస్ట్ నెం. 52 మాత్రమే. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 3599/2001, నరసరావుపేట ఎస్.ఆర్.ఓ.)		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల [illegible]

ప్రదేశం : గుంటూరు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి, చెన్నై, తేది : 9-11-2022, సి.పి. నెం. 69-76 ఆఫ్ 2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన **జోనల్ ఆఫీస్ చిరునామా :** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034. **మరియు బ్రాంచి ఆఫీస్ నరసరావుపేట** వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము. ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.
చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	**1) కాల్వ వీరబ్రహ్మం,** తండ్రి : పెద లింగయ్య, డి.నెం. 29-2557/1, సీతయ్య నగర్, వినుకొండ (పోస్టు & మం), గుంటూరు జిల్లా. **2) కాల్వ లక్ష్మి,** భర్త : వీరబ్రహ్మం, డి.నెం. 29-2557/1, సీతయ్య నగర్, వినుకొండ (పోస్టు & మం), గుంటూరు జిల్లా. **3) నందూరి విజయలక్ష్మి,** భర్త : వెంకటనారాయణాచారి, డి.నెం. 29-2557/1, సీతయ్య నగర్, వినుకొండ (పోస్టు & మం), గుంటూరు జిల్లా. **4) నందూరి చిన్న కేశవ చారి,** తండ్రి : వెంకట నారాయణ, డి.నెం. 33-90, ఇందిరా నగర్, వినుకొండ (పోస్టు & మం), పల్నాడు జిల్లా.	08-07-2024 / Rs. 15,00,000/-	24-10-2025 / రూ. 21,82,395/- (అక్షరాలా ఇరవై ఒక్క లక్ష ఎనభై రెండు వేల మూడు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **VNKN3TF2303310001**		
	షెడ్యూల్ ఆస్తులు శ్రీమతి కాల్వ లక్ష్మి & నందూరి విజయలక్ష్మి గార్లకి చెందినవి : ఐటమ్ నెం. 1 : పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్ డిస్ట్రిక్ట్, వినుకొండ మండలం, చీకటీగలపాలెం గ్రామ పంచాయితీ ఏరియా, తిమ్మాయపాలెం శివారు, తిమ్మాయపాలెం గ్రామం, డి.నెం. 672-1-1సి వద్ద ఎకరా 0.04 సెంట్లు, డి.నెం. 672-1-2బి వద్ద ఎకరా 0.64 సెంట్లు, డి.నెం. 672-2-2ఎ వద్ద ఎకరా 0.17 సెంట్లు, డి.నెం. 665-ఎ వద్ద ఎకరా 0.16 సెంట్లు, డి.నెం. 665-బి వద్ద ఎకరా 0.14 సెంట్లు, డి.నెం. 665-సి వద్ద ఎకరా 0.05 సెంట్లు, డి.నెం. 672-3-2డి వద్ద ఎకరా 0.08 సెంట్లు, డి.నెం. 672-3-2ఇ-1 వద్ద ఎకరా 0.04 సెంట్లు, డి.నెం. 672-3-2ఎఫ్-1 వద్ద ఎకరా 0.08 సెంట్లు, డి.నెం. 664-2 వద్ద ఎకరా 0.11 సెంట్లు, డి.నెం. 661 వద్ద ఎకరా 5.41 సెంట్లు, డి.నెం. 672-2-2సి వద్ద ఎకరా 0.32 సెంట్లు, డి.నెం. 674-2-1బి వద్ద ఎకరా 0.02 సెంట్లు, డి.నెం. 674-2-2బి వద్ద ఎకరా 0.80 సెంట్లు, డి.నెం. 674-2-2సి వద్ద ఎకరా 0.30 సెంట్లు, డి.నెం. 672-1-1ఎ వద్ద ఎకరా 1.41 సెంట్లు, డి.నెం. 672-1-1బి వద్ద ఎకరా 1.85 సెంట్లు, డి.నెం. 672-3-2ఇ వద్ద ఎకరా 0.27 సెంట్లు అందలి ఎకరా 0.14 సెంట్లు, డి.నెం. 672-3-2ఎఫ్ వద్ద ఎకరా 0.14 సెంట్లు అందలి ఎకరా 0.04 సెంట్లు, డి.నెం. 672-1-2ఎ వద్ద ఎకరా 0.30 [illegible]		

[illegible]

ప్రదేశం : గుంటూరు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

నూడిల్స్ పాయింట్లలో మునిసిపల్ అధికారుల తనిఖీలు

సత్తెనపల్లి, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): స్థానిక బస్టాండ్ సమీపంలోగల రెస్టారెంట్లలో, నూడిల్స్ పాయింట్లలో బుధవారం మునిసిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయసారథి ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు తనిఖీలు నిర్వహించారు. రెస్టారెంట్లు, నూడిల్స్‌పాయింట్ల నిర్వాహకులు నిల్వ ఉన్న వంటనూనె, చికెన్ వాడకూడదన్నారు. అలాచేస్తే చర్యలు తప్పవన్నారు. వ్యాపారులు కమర్షియల్ సిలిండర్ మాత్రమే వాడాలన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను, ప్లేట్లను వాడకూడదన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను, గ్లాసులను స్వాధీ నం చేసుకున్నారు. సచివాలయ ఉద్యోగులు, శానిటరీ మేస్త్రీలు పాల్గొన్నారు.

రోడ్ల పై ఆవుల సంచారంతో ఇబ్బందులు

సత్తెనపల్లిలోని ప్రధానరహదారుల్లో ఆవుల సంచారం వల్ల వాహనదారులకు, ప్రజలకు ఆటంకం కలుగుతుందని మునిసిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ బుధవారం తెలిపారు. రోడ్లపై సంచరిస్తున్న 20 ఆవులను బందెలదొడ్డికి తరలించామన్నారు. ఆవుల యజమానులు ఒక్కొక్క ఆవుకు రూ.500 జరిమానా చెల్లించి విడిపించుకోవాలన్నారు. 19వ తేదీలోపు ఆవులను తీసుకువెళ్ళకపోతే గోశాలలకు తరలిస్తామన్నారు. ఆవుల యజమానులు తమ ఆవులను రోడ్లపై వదలరాదని హెచ్చరించారు.

సంక్షిప్తం...

మాచవరం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): మండల గ్రామాల్లో రేషన్‌షాపులను ఆయా గ్రామాల వీఆర్‌వోలు తనిఖీ చేశారు. గత రెండురోజులుగా రేషన్‌షాపులను తనిఖీలు చేస్తూ షాపుల్లో అమ్మకాలు, నిల్వల లెక్కలు తేల్చారు. ప్రతి నెల తనిఖీలు ఉంటాయని తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

● సత్తెనపల్లి రూరల్: ప్రతి ఒక్కరు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టడం ద్వారా వరి పంటలో అధిక దిగుబడి పొందవచ్చని జిల్లా డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం నగేష్ అన్నారు. మండలంలోని కొమెరపూడి ఆర్‌ఎస్‌కేలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల చేత ఎలుకల మందును తయారు చేయించారు. ఈ మందును వరి పొలంలోని గట్లపై ఉన్న ఎలుకల కన్నాల వద్ద పెట్టాలని ఆయన రైతులకు సూచించారు. ప్రభుత్వం వంద శాతం రాయితీపై ఎలుకల మందును రైతులకు ఆర్‌ఎస్‌కేల ద్వారా పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఏవో బీ సుబ్బారెడ్డి, ఏఈవో వై ఏసోబు పాల్గొన్నారు.

● క్రోసూరు: రైతులు తాము వేసిన పంటకు ఈ పంట నమోదు చేయించుకుంటేనే సీసీఐ కేంద్రంలో పత్తిని విక్రయించుకునే అవకాశం ఉంటుందని క్రోసూరు మండల ఏవో వేణుగోపాల్ అన్నారు. బుధవారం దొడ్లేరు, హసనాబాద్ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు కంపాస్ కిసాన్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. ఒక్కొక్క రైతు గరిష్టంగా రోజుకు 100 క్వింటాళ్లు మాత్రమే విక్రయానికి అనుమతి ఇస్తారన్నారు.

● అచ్చంపేట: కూటమి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. బుధవారం అచ్చంపేటలో వైసీపీ నియోజకవర్గస్థాయి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద వినతిపత్రాన్ని కార్యాలయ గోడకు అంటించారు. ప్రైవేటీకరణ రద్దు చేసుకోకపోతే ప్రజాఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. చిలుకా చంద్రయ్య, పక్కాల సూరిబాబు, నెల్లూరి చంద్రబాబు, వైసీపీ కన్వీనర్లు పాల్గొన్నారు.

● మండలంలోని కొండూరులో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో ఏడీఏ మస్తానమ్మ, స్థానిక ఏవో పీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సత్తెనపల్లిలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని ఏడీఏ మస్తానమ్మ తెలిపారు. పత్తి సాగుచేసిన రైతులందరూ ముందుగా ఆయా గ్రామాల్లో రైతు సేవా కేంద్రంలో రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటు సిబ్బంది ప్రభాకర్, మణిరామ్ పాల్గొన్నారు.

● రెంటచింతల: ఇళ్ల మంజూరుకోసం ఆవాస్ ప్లస్‌లో దరఖాస్తు చేసుకోవాలని గృహనిర్మాణశాఖ ఏఈ శ్రీనివాసరావు కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా రేషన్, ఆధార్‌కార్డు, బ్యాంక్‌ఎకౌంట్, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, పొజిషన్ సర్టిఫికెట్, ఇంటిపట్టా ధ్రువపత్రాలతో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా ఆన్‌లైన్ చేయించుకోవాలని కోరారు.

● మండలంలోని పశర్లపాడు గ్రామంలో జూదమాడుతున్న 8మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌హెచ్‌వో తిరుపాల్‌నాయక్ చెప్పారు. వారినుంచి రూ.6730 స్వాధీనం చేసుకున్నామన్నారు.

● మాచర్ల రూరల్: మండలంలోని కంభంపాడులో గల ఆర్‌ఎస్‌కేలో బుధవారం రైతులకు భూమి ఆరోగ్యం, భూసారంపై జిల్లా శిక్షణా కేంద్రం ఏవో అరుణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసారాన్ని పెంచుకోవాలంటే పచ్చిరొట్ట పైర్లు, పంట అవశేషాలను కుళ్లబెట్టుకోవాలన్నారు. అనంతరం వరిలో సామూహిక ఎలుకల నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో పాపకుమారి, వ్యవసాయ విస్తరణాధికారి మార్కండేయులు, కృష్ణారెడ్డి, జగన్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరు హైస్కూలులో డీవైఈవో తనిఖీ

క్రోసూరు, నవంబర్ 12(ఆంధ్రజ్యోతి) క్రోసూరు జడ్పీ హైస్కూలను డీవైఈవో ఏసుబాబు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలలోని విషయాల గురించి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎం బాబురావుకు సూచించారు.

మైనర్‌లకు వాహనాలు ఇస్తే కఠినచర్యలు

● క్రోసూరు ఎస్‌ఐ రవిబాబు

క్రోసూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మైనర్లకు వాహనాలు ఇస్తే కఠినచర్యలు తీసుకుంటామని క్రోసూరు ఎస్‌ఐ పీ రవిబాబు హెచ్చరించారు. బుధవారం దొడ్లేరులో ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ద్విచక్రవాహన దారులు హెల్మెట్ ధరించాలన్నారు. ట్రైనీ ఎస్‌ఐ గోపీ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించండి

● ఎమ్మెల్యే యరపతినేని



ఎమ్మెల్యే యరపతినేనికి సమస్యలను విన్నవిస్తున్న వార్డెన్లు

గురజాలటౌన్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్స్ వార్డెన్లు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. హాస్టల్స్‌లో విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వార్డెన్లు హాస్టల్‌లోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అధికారులు గురువారం హాస్టల్స్‌ను విజిట్ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం నియోజకవర్గంలోని హాస్టల్స్‌ను తాను విజిట్ చేస్తానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖర్‌రెడ్డి, సాగర్ కుడికాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, ఆర్డీవో మురళీకృష్ణ పాల్గొన్నారు. కోటప్పకొండ తరహాలో కృష్ణానది తీరాన గల దైద శ్రీఅమరలింగేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు.

అధికారం కాదు.. అభివృద్ధి ముఖ్యం

అధికారం కాదు.. నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని అంకాళమ్మ దేవస్థానం వద్ద కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గంను అభివృద్ధి చేసి రాష్ట్రంలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే తన ధ్యేయమన్నారు. ఇచ్చినమాట ప్రకారం కాపు కమ్యూనిటి హా ల్‌కు రూ.50లక్షలు మంజూరుచేసినట్లు చెప్పారు. మాడుగుల రోడ్డులో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆధ్వర్యాన ఉమామహేశ్వర కాటన్‌మిల్‌లో ఏర్పాటుచేసిన సీసీఐ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్డీవో కార్యాలయంలో పీఎంఏవై కింద లబ్ధిదారులకు మంజూరైన గృహనిర్మాణ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో సుమారు 1300 గృహాలను మంజూరు చేసిందని, ఇప్పటికే 800 గృహాలు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, కూటమి నేతలు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు టీడీపీ అండ

పిడుగురాళ్ల, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రమాద ఘటనలో బాధిత కుటుంబాలకు టీడీపీ సభ్యత్వంతో అందించే పరిహారం ఎంతో దీమానిస్తుందని ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు. పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో ప్రమాదంలో మృతిచెందిన నంబుల రుక్మిణీ కుటుంబసభ్యులకు రూ.5లక్షల చెక్కును ఎమ్మెల్యే అందించారు.

విలువలతో కూడిన విద్యనందించండి..

ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. తుమ్మలచెరువు మెయిన్ పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ ఫిరోజ్‌బాష విద్యార్థులకు అందిస్తున్న సేవలను గుర్తించిన మంత్రి నారా లోకేశ్ రెండురోజుల క్రితం అతనిని అభినందిస్తూ లేఖ రాశారు. ఎమ్మెల్యే దీనిని గుర్తుచేస్తూ ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు రాబోయే పది పరీక్షలలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు. వచ్చే వారం నుండి పాఠశాలలను సందర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీ విజయసారథి, షేక్ ఖాశింపీరా, ప్రసాద్, పొట్టసిరి నాగేశ్వరరావు, నరమాల హనుమంతరావు, ఎన్‌వీ సాంబశివరావు, ఓర్సు ప్రసాద్, బాజి, దేవదాసు, అంగులూరి గురుమూర్తి, హసన్ అహ్మద్, షేక్ బాజి పాల్గొన్నారు.

● రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడుగా నియమితులైన మేకల దాసు బుధవారం పిడుగురాళ్లలో ఎమ్మెల్యే యరపతినేనిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి పనిచేస్తున్న దాసుకు కూటమి ప్రభుత్వంలో ఎస్సీ కమిషన్ సభ్యుడుగా నియమితులు కావడం అభినందనీయమని పలువురు కూటమి నేతలు తెలిపారు. టీడీపీ నేత నారయ్య, పార్టీ నేతలు వున్నారు.

పేదోడి గూటికి మంగళం పాడిన ఘనుడు జగన్

● ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



పత్తిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో పేదోడి గూటికి మంగళం పాడారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎండగట్టారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏపీ గృహనిర్మాణ సంస్థ, పీఎంఏవై అర్బన్ 2.0 పథకం ద్వారా మంజూరైన గృహ నిర్మాణాలను అనుమతి పత్రాలను ఆయన లబ్ధిదారులకు అందించి మాట్లాడారు. అర్హులందరూ సమీపంలోని సచివాలయంలో నివేశన స్థలాలు, గృహ నిర్మాణాలకు, రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ మదార్‌సాహెబ్, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజబోయిన మధు, జూలకంటి అక్కిరెడ్డి, హౌసింగ్ డీఈ బాలునాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కార్యకర్తల త్యాగాలే పార్టీకి పునాది

కార్యకర్తల త్యాగాలతో పునాదులు వేసుకున్న పార్టీ టీడీపీ అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో నియోజకవర్గ టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, మండల, గ్రామ పార్టీల కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కార్యకర్తలు, నాయకులు త్యాగాలను పార్టీ ఎప్పటికీ మరవదన్నారు. ముందుగా వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ కార్యకర్తలను సన్మానించారు. అనంతరం కమిటి సభ్యులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, పురపాలక సంఘం చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్, వైస్ చైర్‌పర్సన్ యర్రాకుల సిద్ధమ్మ, మేకల దాసు, కుమార్, రాజబోయిన మధుసూదన్ యాదవ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, యాగంటి మల్లికార్జునరావు, గుండాల శ్రీను, వజ్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

దుర్గి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రైతులకు లాభసాటి వ్యవసాయం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని అడిగొప్పులలో శ్రీలక్ష్మి నరసింహ జిన్నింగ్ మిల్‌లో ఏర్పాటుచేసిన సీసీఐ కేంద్రాన్ని బుధవారం జేసీ సూరజ్ గనోరేతో కలిసి ప్రారంభించారు. పత్తికి మద్దతు ధర తెలిపే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలు పారదర్శకంగా జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. రైతులు తెచ్చిన పత్తిని పరిశీలించారు. కార్యక్రమంలో ఏడీఏ జగదీశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజబోయిన మధు, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, జూలకంటి అక్కిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అడిగొప్పులలోని నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారిని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి దర్శించుకున్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలి

● ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని టీడీపీ ప్రజావేదికలో మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి నియోజక వర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్-6 హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ముందుగా ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు తాతా జయ ప్రకాష్ నారాయణ, నాగోతు శౌరయ్య, భీమినేని వందనాదేవి, కనుమూరి బాజీ చౌదరి, చౌట శ్రీనివాసరావు, మస్తాన్‌వలి, మక్కపాటి రామచంద్రరరావు, ఆళ్ళ అమరేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, జాన్‌బాబు, కోమటినేని శోభారాణి, పూజల వెంకటకోటయ్య, గోగినేని కోటేశ్వరరావు, పోట్ల ఆంజనేయులు, మార్కెట్ రాజు, అబ్బూరి రమేష్, అంకాళ్ళ ప్రభుదాసు, శనగపూల నరసింహారావు, ఎర్ర వెంకటేశ్వరరావు, రెడ్డిగూడెం సుభానీ, కందిమళ్ళ రజిని, గొర్రెపాటి సుశీల, పచ్చల నాగేశ్వరరావు, బండారు నాగరాజు, మక్కపాటి రవిచంద్ర, వక్కంటి అజయ్, అంబిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్ద పీట

సత్తెనపల్లి రూరల్, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని భట్లూరులో రూ 40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించి రూ 36లక్షలతో నిర్మించబోయే హెల్త్ సెంటర్‌కు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈదర రామారావు, సంగం డెయిరీ డైరెక్టర్ పోపూరి శేషగిరికుమారి, సత్తెనపల్లి ఏఎంసీ చైర్మన్ కోమటినేని శోభారాణి, టీడీపీ నాయకులు మక్కపాటి రామచంద్రరరావు, కోమటినేని శ్రీనివాసరావు, నెల్లూరి వీరయ్య, జవ్వాజి వెంకటరమణారావు, నెల్లూరి పోలేశ్వరరావు, కోడెల సుబ్బారావు, తాళ్ళూరి షడ్రక్, మందడపు నరసింహారావు, అధికారులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

పట్టణంలోని అమరావతి మేజరు కాలువ వద్ద గల లక్ష్మీ కాటన్ ట్రేడ్‌లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటా మద్దతు ధర రూ.8,110గా ప్రకటించిందన్నారు. పత్తిని రైతులు కేంద్రానికి తెచ్చి మద్దతు ధర పొందాలన్నారు. సీసీఐ కఠిన నిబంధనలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళి వాటిని సడలించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. పారదర్శకంగా పత్తి కొనుగోళ్ళు జరగగాలని బయ్యర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ముందుగా కేంద్రానికి వచ్చిన పత్తిని, తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి, శ్రీనివాసరావు, మార్కెటింగ్ శాఖ జేడీ కే శ్రీనివాసరావు, డీడీ దివాకర్, సత్తెనపల్లి యార్డు కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు బండారుపల్లి నరసింహారావు, చౌటా శ్రీనివాసరావు, నలబోతు వాసు, గొర్రెపాటి సుశీల, మక్కపాటి రవిచంద్ర ఉన్నారు.

పేదల గృహానికి ప్రభుత్వం చేయూత

సత్తెనపల్లి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే ఎన్‌టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 31వ వార్డులో బుధవారం ప్రధానమంత్రి ఆవాజ్ యోజన గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పేదల సొంతింటి కల సాహకారమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి వల్ల 16 నెలల్లో మూడు లక్షల గృహాలను పూర్తి చేసి పేదలకు అందించటం జరిగిందన్నారు. సామూహిక గృహ ప్రవేశాలకు శ్రీకారం చుట్టారన్నారు. పేద ప్రజలకు రెండు సెంట్ల స్థలాన్ని ఇచ్చి పక్కా గృహాలను నిర్మింపచేశారన్నారు. 2029 నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు ఇవ్వటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో తురకా మేరీ గ్రేస్, కోమటినేని శోభారాణి, గుంటూరు ఆశీర్వాదం, మస్తాన్‌వలి, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి

పట్టణంలోని 23వ వార్డు యానాది కుటుంబాలకు చేపలు అమ్ముకొనేందుకు స్థలం కేటాయించాలని బుధవారం ఫెలోషిప్ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ ఎం వెంకటరమణ, యానాది సంఘ నాయకురాలు పరుచూరి వెంకటలక్ష్మిలు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను కలసి వినతిపత్రం అందించారు. యానాది కాలనీలో 30 కుటుంబాలు చేపలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నామని, చేపలు అమ్ముకొనేందుకు శాశ్వత స్థలం లేక వీధుల పక్కన, రహదారుల వెంట అమ్మకాలు చేయాల్సి వస్తుందని తెలిపారు. నరసరావుపేట రోడ్డులో తమకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించి సదుపాయాలు కల్పించాలని కోరారు.

జడ్పీ స్థలం వేలంపై బహిరంగ విచారణ

బెల్లంకొండ, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): బెల్లంకొండలోని జడ్పీ స్థలం వేలంలో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ బుధవారం బహిరంగ విచారణ జరిపారు. బెల్లంకొండలో 9సెంట్ల జడ్పీ స్థలం ఉంది. దాన్ని సంవత్సరానికి రూ.16,500కు అద్దెకు ఇచ్చారు. ఎవరికీ తెలియకుండా స్థలాన్ని టీడీపీకి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు అప్పగించారని జడ్‌పీటీసీ గాదె వెంకటరెడ్డి ఫిర్యాదు చేశారు. దానిపై విచారణ జరిపేందుకు డిప్యూటీ సీఈఓ కృష్ణ బెల్లంకొండ వచ్చి విచారణ జరిపారు. నివేదికను జడ్పీ సీఈవోకు ఇస్తామన్నారు. అనంతరం జడ్పీ పాఠశాలను ఆయన సందర్శించి అక్కడి సమస్య పరిష్కారానికి అంచనాలు రూపొందించి పంపాలని స్థానిక అధికారులను ఆయన ఆదేశించారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కోఆర్డినేటర్ కృష్ణారావు

విజయపురిసౌత్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున యూనివర్సిటి డిగ్రీ పరీక్షలకు స్థానిక ఏపీఆర్‌డీసీ విద్యార్థులకు పరీక్షా కేంద్రంగా స్థానిక ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఈ పరీక్షా కేంద్రాన్ని ఏఎన్‌యూ యూజీ కోఆర్డినేటర్ ఎన్‌వీ కృష్ణారావు తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ లింగేశ్వరరావు తెలిపారు. ప్రిన్సిపాల్ సరోజినిదేవి పాల్గొన్నారు.

పెన్షనర్లకు మెరుగైన సేవలకు చర్యలు

మాచర్ల రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎస్‌బీఐలో పెన్షనర్లకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకుంటామని రీజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లావణ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. పెన్షనర్లు, పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకురాగా ఆమె పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు, మర్రెడ్డి, గౌస్, మాబు, నారాయణ, కిరీటిరెడ్డి, భాస్కరబాబు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరారాధన ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

● తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్

కారంపూడి, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కారంపూడిలో ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న పల్నాటి వీరారాధన ఉత్సవాలను ఏర్పాట్లను పూర్తి చేయాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని వీరుల దేవాలయ ప్రాంగణంలోని యుద్ధభూమిని ఆయన వీరాచార పీఠం నిర్వాహకుడు విజయకుమార్ అయ్యవారుతో పరిశీలించి మాట్లాడారు. విచ్చేసే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. నాగులేరు వాగును పరిశుభ్రం చేసే బాధ్యతను త్వరలో చేపడతామన్నారు.

ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన

పిడుగురాళ్ల, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): అసిస్ట్-ఐటీసీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎస్‌హెచ్‌జీ, వీఏఓలు, సీఆర్‌పీలకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో అసిస్ట్ కో-ఆర్డినేటర్ సీహెచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, చెత్త నుండి సంపద తయారీ తదితర విషయాలను వివరించారు. రహదారుల పక్కన, ఖాళీ ప్రదేశాలలో వ్యర్థాలు పడేయకుండా శుభ్రత పాటిస్తే అంటురోగాలు దరిచేరవని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అసిస్ట్ ట్రైనర్ బొల్లయ్య, ఏపీఎం రమణ పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాలొద్దు : మున్సిపల్ కమిషనర్

పిడుగురాళ్ల, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలో అనధికార నిర్మాణాలను చేపట్టవొద్దని మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఉత్తర్వుల మేరకు అనధికార నిర్మాణాలను చేపట్టవద్దని, భవనం చుట్టూ సెట్‌బాక్స్‌ను వదలాలన్నారు. భవన యజమానులకు ఈ నిబంధనలపై అవగాహన కల్పించామన్నారు. 16వ వార్డు కుమ్మరిపాలెంలో అనధికారికంగా మొదటి అంతస్తును నిర్మిస్తున్నట్లు గుర్తించి టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారని కమిషనర్ తెలిపారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయండి

● జడ్పీ డిప్యూటీ సీఈఓ కృష్ణ

రాజుపాలెం, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జడ్పీ డిప్యూటీ డిప్యూటీ సీఈఓ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాసరావును ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండమోడు-పేరేచర్ల రహదారి నిర్మాణంలో మండల పరిషత్ స్థలం ఏమైనా కోల్పోవాల్సి వస్తే దానికి ఆనుకుని ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందన్నారు. తొలుత కొండమోడు-పేరేచర్ల రహదారి నిర్మాణపనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ పగడాల మొక్కంటి తదితరులున్నారు.

నూరు శాతం ఫలితాలకు కృషి చేయాలి

● ఏపీ మోడల్ స్కూల్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ టెహెర సుల్తాన

నకరికల్లు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): ఏపీ మోడల్ స్కూల్స్‌లో 10, ఇంటర్ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఏపీ మోడల్ స్కూల్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ టెహెర సుల్తాన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం దేచవరం మోడల్ స్కూల్‌లో ఆమె ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్‌లో సమీక్ష నిర్వహించారు. మంచి ఫలితాలు సాధించేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వేళాంగిని మేరి పాల్గొన్నారు.

వాడ బలిజ కుల ధ్రువీకరణ పత్రాలపై విచారణ

నకరికల్లు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): కుంకలగుంట, చేజర్ల గ్రామాల్లో వాడ బలిజ కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంపై బుధవారం విచారణ జరిపినట్లు సత్తెనపల్లి ఆర్డీవో జీ రమణకాంత్‌రెడ్డి తెలిపారు. 1972-2012 సంవత్సరం వరకు బీసీ(ఏ) క్యాటగిరి కింద వాడ బలిజ కుల ధ్రువీకరణ పత్రాలు తమకు జారీ అయ్యాయని ఆయా గ్రామ ప్రజలు తెలిపారు. 2012 తరువాత ఓసీ క్యాటగిరిలో సర్టిఫికెట్లు జారీ చేశారన్నారు. గతంలో మాదిరిగానే వాడబలిజ బీసీ(ఏ) కింద తమకు సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరారు. ఆ తరువాత కుంకలగుంట జడ్పీ హైస్కూలు రికార్డులను ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ కే పుల్లారావులు పరిశీలించారు. విచారణలో రెవెన్యూఅధికారులు పాల్గొన్నారు.

స్ఫూర్తినిస్తున్న పునరుద్ధరణ

● అద్భుతంగా వెంగళాయపాలెం చెరువు సుందరీకరణ
● రూ.1.20 కోట్ల నిధులతో 15 రోజుల్లో పూర్తి
● సుస్థిరమైన విధానాలతో చెరువు నిర్వహణ
● పర్యాటక ప్రదేశంగా చేసేందుకు పుష్కల అవకాశాలు


వెంగళాయపాలెం చెరువు గట్టున పునరుద్ధరించిన బావి


చెరువు గట్టున పిల్లల ఆటస్థలం


అన్ని వయస్సుల వారికి ఆరోగ్యాన్ని పంచేందుకు నిర్మించిన వాకింగ్ ట్రాక్


అభివృద్ధి చేసిన వెంగళాయపాలెం చెరువు

గుంటూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): 150 ఏళ్ల చరిత్ర కలిగిన వెంగళాయపాలెం చెరువును పునరుద్ధరించిన విధానం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా స్ఫూర్తిని నింపుతోంది. ఉప్పునీటితో నిండి ఒక పాడుబడిన చెరువుగా మారిపోయిన ఈ జల ప్రదాయినిని కేవలం 15 రోజుల వ్యవధిలోనే సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయడం, అందులో నీటిని నింపడం, పూడుకుపోయిన బావి లోతు పెంచడం ద్వారా ఇప్పుడు ఈ చెరువు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందుకు ఖర్చు చేసింది కూడా రూ. 1.20 కోట్లు మాత్రమే. అన్నింటి కంటే ముఖ్యం దీనిని భవిష్యత్తులో పాడుబడకుండా నిర్వహించేందుకు ఆదాయం వచ్చే వనరులను కూడా ఏర్పాటు చేయడం. ఈ చెరువు ద్వారా పంట పొలాలకు సాగునీరు, పశువులకు తాగునీరు అందించొచ్చు. అలానే బోర్‌వెల్స్, బావులు రీఛార్జ్ కావడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

● 150 ఏళ్ల క్రితం నిర్మాణం

గుంటూరు నగరానికి ఏడు, ఎనిమిది కిలోమీటర్ల దూరంలోనే ఉన్న వెంగళాయపాలెంలో ప్రజలు వ్యవసాయం, పశువుల పెంపకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ పత్తి, మిర్చి, పొగాకు, కూరగాయలు, ఆకుకూరలు పండుతాయి. 21 ఎకరాల విస్తీర్ణంలో ఈ చెరువును 150 ఏళ్ల క్రితం నిర్మించారు. దీనిని వ్యవసాయ, పశువుల అవసరాలకే వినియోగించేవారు. అయితే 1990లలో గ్రామస్థులు చెరువు గట్టున ఒక బావిని నిర్మించి స్థానిక అవసరాలకు వినియోగిస్తున్నారు. నిర్వహణ లోపం, భారీ వర్షాలు కురిసిన సందర్భాల్లో చెరువుగట్లు దెబ్బతిన్నాయి. అలానే దీనికి వచ్చే వాగునీరు నిలిచిపోయింది. దీంతో ఆయకట్టుకు నీరు అందడం లేదు. ఇక్కడ ఉండే పక్షులు కూడా వలస వెళ్లిపోయాయి. చెరువులో నీరు అడుగంటడం వల్ల పశువుల సంఖ్యను కూడా గ్రామస్థులు తగ్గించుకున్నారు. బావి కూడ పూడుకుపోయింది. ఈ నీటి వనరుని ఎలాగైనా పునరుద్ధరించాలన్న సంకల్పంతో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, గ్రామ కమిటీ సంకల్పించింది. కొండవాగు నుంచి ఏర్పాటైన ఫీడర్ చానల్స్‌లో పూడిక తొలగించడంతో ఇప్పుడు చెరువులోకి స్వచ్ఛమైన నీరు వచ్చి చేరుతోంది. ఒక వేళ అదనంగా చెరువులోకి నీరు వచ్చినా ఆ నీటిని మళ్లించేందుకు 7.20 మీటర్ల పొడవునా కాలువను నిర్మించారు. చెరువు గట్లను బలోపేతం చేశారు. కొండరాళ్లతో రివిట్‌మెంట్ చేశారు. అలానే చెరువును రెండు భాగాలుగా విభజిస్తూ మధ్యలో ఒక గట్టును నిర్మించారు. ఒకదానిని పశువలకు తాగునీటి కోసం, మరొకటి పొలాలకు నీరు పెట్టేందుకు వినియోగించాలని నిర్ణయించారు. నాగార్జునసాగర్ ఫీడర్ చానల్ నుంచి కూడా నీరు వచ్చే ఏర్పాటును అధికారులు చేశారు. ఈ చెరువులో 1.20 లక్షల క్యూబిక్‌మీటర్ల నీటిని ఒడిసి పట్టుకోవచ్చు.

● 15 శాతం పెరగనున్న రైతు ఆదాయం

చెరువుపై ఆధారపడి 102 ఎకరాల్లో వరి సాగు చేయొచ్చు. భూమిలో తేమ శాతం పెరగడం వలన 1066 ఎకరాల్లో రెండు పంటలను ఈ రబీ సీజన్ నుంచే పండించొచ్చు. దీని వల్ల రైతు ఆదాయం 15 శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. 70 అడుగుల్లోనే భూగర్భ జలం అందుబాటులోకి తీసుకురావడం వల్ల రైతులు కొత్తగా 58 బోర్‌వెల్స్ నిర్మాణానికి దరఖాస్తు చేసుకొన్నారు. ఉప్పునీటి శాతం తగ్గడం వల్ల ఐదు పబ్లిక్ బోర్‌వెల్స్ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. ఈ చెరువు వల్ల 103 ఎకరాల్లో మాగాణి, 102 ఎకరాల్లో వరి, 120 ఎకరాల్లో పశుగ్రాసం, 1066 ఎకరాల్లో మెట్ట, 262 ఎకరాల్లో ప్రత్తి, 20 ఎకరాల్లో శనగ పంటకు నీరు అందుతుంది. పూల మొక్కలు మళ్లీ జీవం పోసుకొంటున్నాయి. అలానే వలస పక్షులు వెనక్కు వస్తాయని భావిస్తున్నారు.

● ప్రతి ఏటా రూ.4.12 లక్షల ఆదాయం

ప్రజలను ఈ చెరువుతో భాగస్వామ్యం చేసి నిత్యం సందర్శించేలా చేసేందుకు వాకింగ్ ట్రాక్, నక్షత్రవనం, పిల్లల ఆటస్థలం, సైన్స్ పార్కు, ఓపెన్ ఎయిర్ జిమ్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం (సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం) ఏర్పాటు చేశారు. చెరువు నిర్వహణ కోసం ఐదు ఎకరాల్లో 212 కొబ్బరి చెట్లను నాటారు. ఇవి ఆరో సంవత్సరం నుంచి ఫలసాయాన్ని ఇస్తాయి. దీని వల్ల ఏటా రూ. 4.12 లక్షల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. చేపల వల్ల కూడా ఆదాయం పెరుగుతుంది. బోటింగ్, ఇతర ఆహ్లాదం పంచేవి ఏర్పాటు చేయాలని గ్రామస్థులు నిర్ణయించారు. దీంతో ఇదొక పర్యాటక ప్రాంతంగా మారుతుంది.

వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లతో ఆహ్లాద వాతావరణం

● పంజాబ్ ప్రభుత్వం సెక్రటరీ పరిమిందర్ సింగ్ పాల్


వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌ను సందర్శించిన పంజాబ్ ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ పరిమిందర్ సింగ్ పాల్, ఇతర అధికారులు, కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరుకార్పొరేషన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రోజు రోజుకు విస్తరిస్తున్న నగరాల్లో చెత్త డంపింగ్ యార్డ్‌లు లేకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు దోహదపడతాయని పంజాబ్ ప్రభుత్వ స్పెషల్ సెక్రటరి పరిమిందర్ సింగ్ పాల్ అన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్టడీ టూర్‌లో భాగంగా బుధవారం పంజాబ్ నుంచి స్పెషల్ సెక్రటరి పర్మీందర్ పాల్ సింగ్, పగ్వారా కార్పొరేషన్ కమిషనర్ అక్షిత గుప్తా, పీఎంఐడీసీ సీనియర్ మేనేజర్ సిమర్జీత్ కౌర్, గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నాయుడుపేటలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత ప్లాంట్ సామర్థ్యం, పని తీరు, అవసరమైన వ్యర్థాలు, ఏపీ మున్సిపాల్టీల నుంచి ఎంత చెత్త వస్తుంది, ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది, ఉత్పత్తి అయిన విద్యుత్ వినియోగం, విక్రయాలు, వ్యర్థాల నుండి వచ్చే బూడిద నిర్వహణ, పర్యావరణ అంశాలు, ప్లాంట్ ఏర్పాటుకు పెట్టుబడి తదితర వివరాలను జిందాల్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ, జిందాల్ ప్లాంట్ నిర్వహణలో వ్యర్థాల తరలింపునకు గుంటూరు నగరపాలక సంస్థ నోడల్ కార్పొరేషన్‌గా ఉండి, ప్రతి రోజు సుమారు 4 వందల టన్నుల వ్యర్థాలను పంపుతున్నామన్నారు. .అనంతరం పంజాబ్ అధికారుల బృందం జిందాల్ ప్లాంట్‌లోని టిప్పింగ్ ఫ్లోర్, గ్రాప్ కంట్రోల్ రూమ్, బాయిలర్స్, ఫ్లూ గ్యాస్ క్లీనింగ్ సిస్టం, సిబ్బంది, డీసీఎస్ కంట్రోల్ రూమ్‌లు, వాటి పనితీరును అడిగి తెలుసుకొని, ప్లాంట్ కెపాసిటీ, ప్రస్తుతం వస్తున్న వ్యర్థాలు, పంపుతున్న మునిసిపాలిటీలు, రోజువారీ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, వ్యర్థాల నిర్వహణ వంటి సమగ్ర వివరాల డాక్యుమెంట్ అందించాలని కోరారు. పర్యటనలో జీఎంసీ సీఎంవోహెచ్ డాక్టర్ పి.శాంతి కళ, జిందాల్ ప్లాంట్ ఏపీ ప్రెసిడెంట్ ఎంవీ చారి బృందం పాల్గొన్నారు.

రాజధానిలో కొత్తగా భూకేటాయింపులకు అనుమతి

గుంటూరు, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధానిలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు, వివిధ సంస్థలు స్థాపించేందుకు భూకేటాయింపులు చేయాలని అందిన దరఖాస్తులను పరిశీలించి మంత్రుల బృందం చేసిన సిఫార్సుల మేరకు మునిసిపల్ పరిపాలన (సీఆర్‌డీఏ) శాఖ అనుమతులు మంజూరుచేసింది. ఈ నెల 8న మంత్రుల బృందం సమావేశమై చర్చించి ప్రభుత్వానికి సిఫార్సులు చేసింది. వాటి ఆధారంగా కొత్తగా 11 సంస్థలకు 49.50 ఎకరాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బాసిల్-వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ (ఐనవోలు, మందడం సర్వే నంబర్లలో) ఏర్పాటుకు 4 ఎకరాలు ఎకరం రూ.50లక్షలకు, శాంక్టామరియా ఇంటర్నే షనల్ స్కూల్ స్థాపించేందుకు 8 ఎకరాలు తుళ్లూరులో ఎకరం రూ.50లక్షలకు, సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటుకు 15 ఎకరాలు నవులూరులో 60 సంవత్సరాల లీజుకు చదరపు భూమి రూ.1కి, ఎకరానికి రూ.4.1కోట్ల ప్రీమియం, కాగ్ రెసిడెన్షియల్‌ని 5 ఎకరాల్లో ఐనవోలులో నిర్మించేందుకు 4.1 ఎకరాల ఫ్రీహోల్డ్ భూమి, ఎన్‌టీపీసీని రాయపూడిలో 1.50 ఎకరాల్లో ఏర్పాటు చేసేందుకు 60 ఏళ్ల పాటు చదరపు మీటరు రూ.1కి లీజుకు, రూ.4.1కోట్ల ప్రీమియం ఎకరానికి, జ్యుడీషియల్ అకాడమిని పిచ్చుకలపాలెంలో 4.83 ఎకరాల్లో ఏర్పాటుకు 60 ఏళ్లపాటు చదరపు మీటరు రూ.1కి లీజుకు, కాస్మోస్ 2-ప్లానిటోరియం(ఐఐఏ) ని ఐదు ఎకరాల్లో అనంతవరంలో ఏర్పాటుకు 60 ఏళ్ల పాటు చదరపు మీటరు రూ.1కి లీజుకు కేటాయించారు. ఉద్దండ్రాయునిపాలెంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 0.40 ఎకరాలు, పంజాబ్ నేషనల్ బ్యాంకు 0.40 ఎకరాలు, ఐడీబీఐ బ్యాంకు లిమిటెడ్ 0.40 ఎకరాలను ఏర్పాటుకు 60 ఏళ్ల పాటు చదరపు మీటర్ రూ.1కి లీజుకు, ఎకరానికి రూ.4.1 కోట్ల ప్రీమియం, నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్‌ఏసీ)ని 5 ఎకరాల్లో తుళ్లూరులో ఏర్పాటుకు 60 ఏళ్ల పాటు చదరపుమీటరు రూ.1కి లీజుకు, ప్రీమియం రూ.4.1 కోట్లను ఎకరానికి కేటాయించింది. గతంలో భూ కేటాయిం పులు చేసిన కొన్ని సంస్థలకు సవరణలు చేసింది. హైదరా బాద్ ఎడ్యుకేషనల్ అకాడమి(ఇండస్ ఇంటర్నేషనల్ స్కూ ల్స్)కి తుళ్లూరులో 8 ఎకరాలు ఎకరం రూ.50లక్షలకు, బీపీసీఎల్ ఆఫీసు నిడమర్రులో 1.34 ఎకరాలు, ఐఆర్‌సీటీసీకి వెలగపూడిలో 2 ఎకరాలు, ఏపీహెచ్ఆర్‌డీఐకి శాఖమూ రులో 10 ఎకరాలు 60 ఏళ్ల పాటు లీజుకు చదరపు మీటర్ రూ.1కి, ఎకరానికి రూ.4.1 కోట్ల ప్రీమియం, ఎక్స్‌ఎల్ఆర్ఐకి ఐనవోలులో 61.79 ఎకరాలు ఎకరం రూ.50 లక్షలకు. హడ్కోకి 9.17 ఎకరాలను ఎకరం రూ.4 కోట్లకు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

● సిబ్బంది నివాసాల కోసం

ఇదే విధంగా బ్యాంకులు, ప్రభుత్వరంగ సంస్థలు అధికారులు, సిబ్బంది నివాసాల కోసం ఐనవోలులో ఏపీసీవోబీ 2.60 ఎకరాలు, ఎస్‌బీఐ 2.05 ఎకరాలు, ఆర్‌బీఐ 4.04 ఎకరాలు, బ్యాంక్ ఆఫ్ బరోడ 1.15 ఎకరాలు, కెనరా బ్యాంకు 0.80 ఎకరాలు, బ్యాంకు ఆఫ్ ఇండియా 0.82 ఎకరాలు, బీపీసీఎల్ 1.10 ఎకరాలు, ఎన్ఐఏసీఎల్ 0.50 ఎకరాల భూమిని 60 ఏళ్ల పాటు చదరపు మీటర్ రూ. 1కి, ఎకరానికి రూ.4.1 కోట్ల ప్రీమియంతో మంజూరు చేసింది. అమరావతి ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అకాడమికి నెక్కల్లులో 3 ఎకరాల భూమిని ఎకరం రూ.50 లక్షలకు, ఎఫ్‌సీఐకి నేలపాడులో 0.50 ఎకరాలు, ఐనవోలులో 0.60 ఎకరాల భూమిని ఎకరం రూ.4 కోట్లకు, కాంధారి హోటల్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు తుళ్లూరులో ఎకరం రూ.1.50 కోట్లకు, కిన్నెర గ్రూపు ఆఫ్ హోటల్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు మందడంలో ఎకరం రూ.1.50 కోట్లకు, ఏపీ పబ్లిక్ లైబ్రరీస్ డిపార్టుమెంట్‌కి 6.19 ఎకరాల భూమిని 60 ఏళ్ల పాటు చదరపు మీటర్ రూ.1కి, గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి శాకమూరులో నాలుగు ఎకరాలు ఎకరం రూ.50 లక్షలకు కేటాయింపులు చేసింది.

మొబైల్ యాప్‌తోనే..

● కపాస్ కిసాన్ యాప్‌తో సీసీఐ కొనుగోళ్లు



పిడుగురాళ్ల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొన్ని నిబంధనలతో రైతులు ఇకపై సీసీఐ కేంద్రాలకు నేరుగా పత్తిని తీసుకెళ్లి అమ్మే వీలు లేకుండా పోయింది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు ముందుగా స్లాట్‌ను బుక్ చేసుకొని అధికారులు చెప్పిన తేదీ, సమయానికి పత్తిని తీసుకెళ్లి విక్రయించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో రైతులు కాస్త చైతన్యవంతులై మొబైల్ యాప్‌ను ఉపయోగించుకోవడం నేర్చుకోవాలి.

● ఇలా స్లాట్ బుక్ చేసుకోవాలి

ప్రతి రైతు తమ మొబైల్‌లోని గూగుల్ ప్లే స్టోర్ ద్వారా కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మొబైల్ నెంబరుకొచ్చిన ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలి. ఆ తరువాత ఎక్కడెక్కడ సీసీఐ కొనుగోలు కేంద్రాలున్నాయో చూసుకోవాలి. అనంతరం తమకు దగ్గరలోని కేంద్రంలో పత్తిని అమ్మేందుకు స్లాట్ బుక్ చేసుకోవాలి. స్లాట్ బుక్ చేసుకున్న రైతులు తమకు కేటాయించిన తేదీ, సమయంలో సీసీఐ కేంద్రానికి పత్తిని తీసుకెళ్లి విక్రయించుకోవాల్సి ఉంటుంది.

● జిల్లాలో 11 సీసీఐ కేంద్రాల ఏర్పాటు

పల్నాడు జిల్లాలో మొత్తం 11 సీసీఐ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గురజాల నియోజకవర్గం పరిధిలో పిడుగురాళ్ల, బ్రాహ్మణపల్లి, గురజాల, నరసరావుపేట పరిధిలో మూడు, క్రోసూరు, చిలకలూరిపేట పరిధిలో రెండు, మాచర్లలో ఒకటి, మరో ప్రాంతంలో ఒక సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసింది.

● మద్దతు ధర రూ.8,110

కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్‌కు పత్తికి క్వింటాల్‌కు ధర రూ.8,110గా నిర్ణయించింది. పత్తిలో తేమ 8 శాతం ఉంటే రూ.8,110, 9శాతం ఉంటే రూ.8,028.90, 10శాతం ఉంటే రూ.7,947.80, 11శాతం ఉంటే రూ.7,866.70, 12శాతం ఉంటే రూ.7,758.60 చొప్పున మద్దతు ధరను ప్రకటించారు. తేమ శాతం 8 నుంచి 12 శాతంలోపే ఉండాలని పేర్కొన్నారు.

పేకాట పోలీసులపై సస్పెన్షన్ వేటు

● పట్టుబడిన వెంటనే ప్రాథమిక విచారణ... బదిలీ
● సమగ్ర విచారణ అనంతరం ముగ్గురిపై సస్పెన్షన్ వేటు
● సత్తెనపల్లి కానిస్టేబుల్‌పై పల్నాడు ఎస్పీకి నివేదిక
● గాడి తప్పితే సహించేది లేదంటూ హెచ్చరిక

గుంటూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పేకాటాడుతూ పట్టుబడిన పోలీసులపై సస్పెన్షన్ వేటుపడింది. ఇటీవల పెదకాకాని పోలీస్‌స్టేషన్ పరిధిలోని హోటల్లో మద్యం సేవిస్తూ, పేకాడుతూ పట్టుబడిన ముగ్గురు పోలీసులను సస్పెండ్ చేస్తూ ఎస్పీ వకుల్‌జిందాల్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. గాడితప్పి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదంటూ ఎస్పీ హెచ్చరించారు. మూడు రోజుల క్రితం పెదకాకాని సమీపంలోని జాతీయ రహదారి పక్కన హోటల్లో పేకాట శిబిరం నడుస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో పోలీసులు ఆ హోటల్‌పై దాడి చేయగా నలుగురు పోలీసులు, ముగ్గురు ప్రైవేటువ్యక్తులు చిక్కారు. అందులో పెదకాకాని ఏఎస్సై కె.వెంకటరావు, ఈస్ట్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ రాధాకృష్ణ, తుళ్ళూరు హెడ్ కానిస్టేబుల్ ఆర్ రాజేంద్రప్రసాద్, పల్నాడు జిల్లాకు చెందిన వీరబాబు, మరో ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు ఉన్నారు. వెంటనే టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంబంధిత సీఐకు ఫోన్ చేశారు. అయితే ఆ సమయంలో ఆయన ఎస్పీ వద్ద సమావేశంలో ఉండడంతో ఫోను మాట్లాడలేక పోయారు. దీంతో సిబ్బంది మరో సీఐకు ఫోన్ చేయగా ఆయన వారు మద్యం సేవిస్తున్నట్లుగా భావించి వదిలేయాలని సూచించారు. దీంతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది వారిని వదిలేసి వెనక్కి వచ్చేశారు. కొద్దిసేపటి తర్వాత ఎస్పీ సమావేశం నుంచి బయటికి వచ్చిన సంబంధిత సీఐ తన ఫోన్‌లో మిస్డ్‌కాల్ చూసి టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి ఫోన్ చేశారు. హోటల్లో మద్యంసేవిస్తూ, పేకాడుతూ పట్టుబడిన విషయం ఆయనకు చెప్పగా వెంటనే వారిని పెదకాకాని పోలీస్‌స్టేషన్లో అప్పగించాలని సూచించారు. అయితే అప్పటికే మరో సిఐ సూచన మేరకు వదిలేసి వచ్చేశామని చెప్పడంతో ఆయన విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ప్రాథమిక విచారణ జరిపి క్రమశిక్షణా చర్యల్లో భాగంగా అదే రోజు వారిని బదిలీ చేశారు. గుంటూరు జిల్లా పరిధిలో ఉన్న ముగ్గురు పోలీసులపై బదిలీ వేటువేసి సమగ్ర విచారణకు ఆదేశించారు. విచారణలో వారు పేకాట ఆడుతూ పట్టుబడిన విషయం వాస్తవమేనని తేలింది. సంబంధిత ఏఎస్ఐ గతంలోనూ పేకాట ఆడిస్తున్నట్లు ఆరోపణలు ఉండడంతో ఈ వ్యవహారంపై ఎస్పీ వకుల్ జిందాల్ సీరియస్‌గా స్పందించారు. పెదకాకాని ఏఎస్ఐ కె.వెంకట్రావు, ఈస్ట్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ రాధాకృష్ణ, తుళ్లూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఆర్ రాజేంద్రప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా ఈ ఘటనలో పట్టుబడిన పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన కానిస్టేబుల్ వీరబాబుపై చర్యలకు సిఫారసు చేస్తూ పల్నాడు ఎస్పీకి నివేదిక పంపారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ, సిబ్బంది చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనడం లేదా వాటికి సహకరించడం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, అలాంటి వారికి శాకాపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

● ఇటీవలే ఎస్సై సహా నలుగురిపై వేటు

ఇదే తరహాలో ఇటీవల జిల్లాలో గాడితప్పిన ఖాకీలపై ఎస్పీ వకుల్ జిందాల్ కన్నెర్ర చేశారు. జిల్లావ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ప్రైవేటు పంచాయతీలు సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ స్టేషన్లో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించారు. తొలుత ఆరోపణలు ఎదుర్కొన్న నగరంపాలెం, పెదకాకాని పోలీస్ స్టేషన్లలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణకు ఆదేశించారు. విచారణ నివేదికల ఆధారంగా ఈ నెల 6న నగరంపాలెం ఎస్సై నలాం, హెడ్ కానిస్టేబుల్ రమేశ్, అలాగే ఉద్యోగం నుంచి డిస్మిస్ అయి పోలీసుగా చలామణి అవుతున్న గఫార్, పోలీసు శాఖతో సంబంధం లేని ప్రైవేటు డ్రైవర్ డానియేల్, పెదకాకాని స్టేషన్ కానిస్టేబుల్ బి.సురేశ్ కుమార్, హోంగార్డు హరీశ్‌పై కొరడా ఝుళిపించి ఖాకీలకు హెచ్చరికలు పంపారు.

కిట్స్ అధినేత కోయ సుబ్బారావుకు డాక్టరేట్


కోయ సుబ్బారావు

గుంటూరు (విద్య), నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావుకు మలేసియా, అమెరికాకు చెందిన మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా స్థానిక చంద్రమౌళి నగర్‌లోని గొట్టిపాటి కల్యాణ మండపంలో కోయ సుబ్బారావును ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధులు బుధవారం సత్కరించారు. కోయ సుబ్బారావు మూడు దశాబ్దాలుగా సాంకేతిక విద్యారంగంలో ఉంటూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా సంస్థలను నిర్వహిస్తున్నారని వక్తలు హర్షం వ్యక్తం చేశారు.అత్యవసర సమయాల్లో పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఆయన చేపట్టారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా కోయ సుబ్బారావును ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఆర్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాల కృష్ణ, మలినేని గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ మలినేని పెరుమాళ్, జేకేసీ షటిల్ ఫ్రెండ్స్, జీఎస్ఆర్ స్కూల్ అధినేత జి.సాంబశివరావు, కిట్స్ కళాశాల డైరెక్టర డాక్టర్ కె.హరిబాబు, అధ్యాపకులు తదితరులు సత్కరించారు.

ఎంఎస్‌ఎంఈలకు యూనియన్ బ్యాంకు చేయూత


సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల యజమానులకు రూ. 20 కోట్ల రుణపత్రాలు అందజేస్తున్న యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ జవహర్, డిప్యూటీ రీజనల్ హెడ్ అస్వర్త నాయక్ తదితరులు

గుంటూరు సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) అభివృద్ధి కోసం యూనియన్ బ్యాంకు చేయూతనందిస్తుందని రీజనల్ హెడ్ ఎస్.జవహర్ అన్నారు. గుంటూరులోని యూనియన్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంఎస్‌ఎంఈ పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ, అర్హులైన వ్యాపారులకు రూ.20 కోట్ల రుణ పత్రాలు అందజేసినట్లు వెల్లడించారు. ఎంఎస్‌ఎంఈ పరిశ్రమల యజమానులతో యూనియన్ బ్యాంకు అనుబంధాన్ని బలోపేతం చేయడంతో పాటు, కేంద్రీకృత ఆర్థిక పథకాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజినల్ హెడ్ అస్వర్త నాయక్, ఎంఎస్‌ఎంఈ పాయింట్ హెడ్స్ సత్యజిత్ కబి, హరే రామ్ షా తదితరులు పాల్గొన్నారు.

● రూ. 20 కోట్ల రుణ పత్రాలు అందజేత

అక్రమ అంతస్తుల క్రమబద్ధీకరణ

(5వ పేజీ తరువాయి)

వర్తిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న భవనాలకు వర్తించదు. దరఖాస్తుతో పాటు ఈసీ, భవనం ఫొటోలు, ఇండెంటి బాండ్ తదితర పత్రాలు జత పరచాల్సి ఉంది. రూ.10 వేల ఫీజు చెల్లించాల్సి ఉంది. భవనాలకు బిల్టప్ ఏరియా ప్లస్ మార్కెట్ వ్యాల్యూ ప్రకారం అపరాధ రుసం విధిస్తారు.

జరిమానాలు ఇలా..

నిషేధిత స్థలాల్లో నిర్మించిన భవనాలకు బీపీఎస్ వర్తించదు. 50 చదరపు మీటర్లలోపు ఉన్న రెండు అంతస్తుల భవనాలను క్రమబద్ధీకరణ నుంచి ప్రభుత్వం మినహాయింపునిచ్చింది. భవననిర్మాణ అనుమతి రుసుం, అభివృద్ధి చార్జీలు విధిస్తారు. ప్లాన్ తీసుకుని అంతకు మించి నిర్మించిన ఫ్లోర్లకు జరిమానా విధిస్తారు. అపార్ట్‌మెంట్లలో ప్లాన్‌లేకుండా నిర్మించిన ఫ్లోర్లకు 600 అడుగుల వరకు చదరపు అడుగుకు రూ.120, 601నుంచి 1,200 అడుగుల వరకు రూ.150, 1,201నుంచి 2వేల అడుగుల వరకు రూ.180, ఆ పైబడిన నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.200 జరిమానా చెల్లించాల్సి ఉంది. ప్లాన్ అతిక్రమించి నిర్మించిన భవనాలకు 600 చదరపు అడుగుల వరకు రూ.20వేలు, 601 నుంచి 1200 అడుగుల వరకు రూ.40 వేలు, 1201 నుంచి 2వేల అడుగుల వరకు రూ.60 వేలు, 2వేల అడుగులకు ఆ పైబడిన నిర్మాణానికి రూ.80 వేలు జరిమానా చెల్లించాలి.

హృద్రోగికి అరుదైన చికిత్స

● ప్రభుత్వ సమగ్రాస్పత్రి కార్డియాలజిస్టుల ఘనత


కేసు వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు డాక్టర్ రమణ యశస్వి, డాక్టర్ శ్రీకాంత్, ఇన్‌సెట్‌లో కోలుకున్న యేసయ్య



గుంటూరు మెడికల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి కార్డియాలజీ వైద్యులు అరుదైన గుండె చికిత్స నిర్వహించారు. బైపాస్ సర్జరీ చేసేందుకు వీలులేని హైరిస్క్ రోగికి, వినూత్నంగా డీకే క్రష్ టెక్నిక్‌లో రెండు స్టెంట్లను విజయవంతంగా అమర్చారు. ఈ చికిత్స అనంతరం రోగి గుండెకు రక్త సరఫరా మెరుగుపడింది. బుధవారం సూపరింటెండెంట్ చాంబర్‌లో విలేకరులకు ఈ కేసు వివరాలను కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ శ్రీకాంత్ వెల్లడించారు. ప్రకాశం జిల్లా గోగులపల్లికి చెందిన యేసయ్య గత నెల 19న తీవ్రమైన గుండె నొప్పితో వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్‌లో చేరారు. గుండెకు 90 శాతం రక్తం పంపింగ్ చేసే బృద్ధమనిలోని ఎడమ రక్తనాళంలో పూడికలు ఉన్నట్లు గుర్తించాం. అతడి ఆరోగ్య రీత్యా ఆపరేషన్ చేసేందుకు వైద్యులు సంశయించారు. రోగి కూడా ప్రాణభయంతో శస్త్ర చికిత్స వద్దని కోరాడు. ఈ నేపథ్యంలో నవంబరు మూడో తేదీన యేసయ్యకు యాంజియోప్లాస్టీ చేసి స్టెంట్లు అమర్చారు. బైఫర్కేషన్ ఆపరేషన్లలో సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించేందుకు వైద్యులు డబుల్ కిస్ క్రష్ టెక్నిక్‌ను వినియోగించారు. గుండె రక్తనాళం బైఫరికేషన్ (రెండుగా విడిపోయే చోట) పూడికలను పరిష్కరించేందుకు ఈ టెక్నిక్‌ను ఉపయోగిస్తారు. మొదట ఒక స్టెంట్‌ను అమర్చిన తర్వాత బెలూన్‌ను స్టెంట్‌లో పెట్టి దాన్ని గాలితో నింపి రక్తనాళాల గోడలకు సరిపోయేలా నొక్కుతారు. రక్తనాళం వంపు తిరిగిన భాగంలో స్టెంట్ సరిగ్గా అమర్చేందుకు బెలూన్‌తో ఈ విధంగా కిస్సింగ్ చేస్తారు. తర్వాత మరోక స్టెంట్‌ను అమర్చి ఇదే రీతిలో మరో సారి కిస్సింగ్ చేశారు. దీనినే డబుల్ కిస్సింగ్ క్రష్ టెక్నిక్‌గా పిలుస్తారని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ప్రస్తుతం యేసయ్య ఆరోగ్యపరంగా కోలుకోవడంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రైవేటు వైద్యశాలల్లో ఈ వైద్యచికిత్సకు రూ.7 లక్షల ఖర్చు అవుతుందని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. సమావేశంలో కార్డియాలజిస్టులు రాజేంద్ర బేతం, బుచ్చిబాబు, పాటిబండ్ల శివాజీ, శివశంకర్ పాల్గొన్నారు. అరుదైన వైద్యచికిత్స చేసిన కార్డియాలజీ వైద్య బృందాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి అభినందించారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

విద్యార్థి అదృశ్యం

నరసరావుపేట లీగల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థి గత శనివారం నుంచి కనిపించడం లేదని తండ్రి కిరణ్ కుమార్ బుధవారం మొదటి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మొదటి పట్టణ ఎస్‌ఐ కె.అరుణ తెలిపిన వివరాల ప్రకారం, ఏడో తరగతి విద్యార్థి శ్యాంకుమార్ ప్రతి శనివారం పట్టణంలోని బాపనయ్యనగర్‌లో నివసించే మేనమామ వద్దకు వెళ్తుంటాడు. అదే మాదిరిగా గత శనివారం కూడా వెళ్లి తిరిగి రాలేదని విద్యార్థి తండ్రి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పీపీపీలోనే వైద్య కళాశాలల నిర్మాణం

● కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలలపై వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. ఎట్టి పరిస్థితిల్లోనూ పీపీపీ మోడల్‌లోనే కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలను నిర్మించి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు. పీపీపీ మోడల్ అయితేనే కళాశాలల నిర్మాణం పూర్తవుతుందన్న విషయం జగన్‌కు తెలుసని, అయినా రాజకీయ ఉనికి కోసం కోటి సంతకాల సేకరణ అంటూ డ్రామా మొదలు పెట్టారని కొమ్మాలపాటి బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు.

పెట్టుబడుల సదస్సును భగ్నం చేసేందుకు జగన్ కుట్ర

● చీఫ్ విప్ జీవీ

వినుకొండ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): సీఐఐ పెట్టుబడుల సదస్సును భగ్నం చేసేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు అన్నారు. బుధవారం చీఫ్ విప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అబద్ధాలు, అసత్య ప్రచారాలు, కోటి సంతకాల పేరుతో జగన్మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1550 కోట్లు ఖర్చు చేయటమే తప్ప ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల కేటాయించని జగన్‌రెడ్డికి ఇప్పుడు ధర్నాలు, నిరసనలు చేసే హక్కు లేదని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావటం ఇష్టంలేని జగన్, వైసీపీ నేతలు పెట్టుబడుల సదస్సును భగ్నం చేసేందుకు ఇటువంటి కుట్రలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. పీపీపీ మోడల్ ద్వారా 500 ఉన్న మెడికల్ సీట్లు 1750కు పెరుగుతాయని, అలాగే 110ఫ్రీ సీట్లు పేద విద్యార్థులకు అందుతాయని చెప్పారు. కాలేజీల ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. ఇది ఇష్టం లేని జగన్ దుర్మార్గాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జూదరుల వాహనాలు స్వాధీనం

కాకాని (నరసరావుపేట రూరల్), నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాకానిలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై నరసరావుపేట రూరల్ పోలీసులు దాడి చేశారు. పోలీసులను చూసి జూదరులు తమ మోటారు సైకిళ్లను వదిలేసి పరారయ్యారు. జూదరుల రెండు మోటారు సైకిళ్లను రూరల్ ఎస్‌ఐ కిషోర్ తన సిబ్బందితో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

సమాజసేవ ప్రతి కార్పోరేట్ వ్యాపారవేత్త బాధ్యత

● ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ వ్యాపారవేత్తలు తప్పనిసరిగా సమాజసేవను చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం హైదరాబాద్ శిల్పకళా వేదికగా జరిగిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సీఎస్ఆర్) సమ్మిట్-2లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సీఎస్ఆర్ ప్రతినిధులు నరసరావుపేట నియోజకవర్గంలో పర్యటించి స్థానిక అవసరాలను తెలుసుకొని జాయింట్ ప్రాజెక్టులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, 1500 మందికి పైగా కార్పొరేట్ లీడర్లు, సీఎస్ఆర్ ప్రొఫెనల్స్, పాలసీ మేకర్స్, ఎన్‌జీవోలు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

● నరసరావుపేట టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీఎఫ్ అంతర్ జిల్లాల అండర్-19 స్విమ్మింగ్ పోటీల్లో ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి కె.శివసాకేత్ బంగారుపతకం సాధించాడని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్.సుధీర్ బుధవారం తెలిపారు. బటర్-ఫ్లై ఈవెంట్ 200 మీటర్లలో బంగారం, 100 మీటర్లు, 50 మీటర్ల పోటీలలో కాంస్య పతకాలు సాధించాడని చెప్పారు.

● వినుకొండ టౌన్: రాష్ట్రస్థాయి పోటీలకు గీతమ్స్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ మాలపాటి కృష్ణవేణి బుధవారం తెలిపారు. ఈ నెల 7,8వ తేదీలలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఖోఖో అండర్ 14విభాగంలో మువ్వ యోగి రంజిత్, అండర్ 17 విభాగంలో నక్క సాయి చరణ్ రెడ్డి, మారెళ్ళ వెంకట అవినాష్ రెడ్డి, అండర్ 17 అథ్లెటిక్స్ పోటీలలో 800 మీటర్ల పరుగు పందెం పోటీలలో నక్క సాయి చరణ్‌రెడ్డి, అండర్ 17 వాలీబాల్‌లో ఆళ్ల విశాల్‌రెడ్డి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు.

● నరసరావుపేట కల్చరల్: ప్రతిష్టాత్మక ఇండియన్ మిలటరీ అకాడమి నిర్వహించే జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమానికి పట్టణంలోని నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ సీనియర్ సార్జెంట్ బి.పూర్ణసాయి వినయ్‌కుమార్ ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● నరసరావుపేట టౌన్: కేసానుపల్లిలోని ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో బుధవారం వరల్డ్ న్యుమోనియా డే కార్యక్రమాన్ని నిర్వహించారు.

కోలాహలంగా గృహ ప్రవేశాల వేడుక



నూతన గృహాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కలెక్టర్ కృతికా శుక్లా

చిలకలూరిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి అవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బుధవారం చిలకలూరిపేట పట్టణంలో ఘనంగా గృహప్రవేశాల వేడుకను నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల నూతన గృహాలను ప్రారంభించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గృహ మంజూరు పత్రాలను వారు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ పట్టణంలోని 207 పేద కుటుంబాలకు గృహ మంజూరు పత్రాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జనవరి నాటికి నియోజకవర్గంలో 1148 ఇళ్లను పేదలకు అందించబోతున్నామని చెప్పారు. గృహాలకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని ఆయన వెల్లడించారు. సొంతస్థలంలో ఇళ్లు నిర్మించుకునేవారికి కూటమి ప్రభుత్వం రూ.2.50 లక్షల వరకు సాయంగా అందిస్తోందని, ఆ సొమ్ము లబ్ధిదారులు తిరిగి చెల్లించే పనిలేదన్నారు. జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా జిల్లాలో 11,200 పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి కుటుంబం తమకు మంజూరుచేసిన ఇళ్లను త్వరగా పూర్తిచేస్తేనే, మరలా అర్హులైన ఇతరులకు ప్రభుత్వాల నుంచి ఇళ్ల కేటాయింపు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమిషనర్ పి శ్రీహరిబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గృహ పత్రాలను అందజేస్తున్న చీఫ్ విప్ జీవీ, జీడీసీసీబీ చైర్మన్ మక్కెన, టీడీపీ నాయకులు, అధికారులు

నూజెండ్ల మండలంలో...

నూజెండ్ల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పేదలకు శాశ్వత గృహ నిర్మాణాలను పూర్తిచేసి వారి సొంతింటి కల నెరవేర్చటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని గుర్రపునాయుడుపాలెంలో ప్రభుత్వం నిర్మించిన గృహాలను బుధవారం లబ్ధిదారులతో కలసి గృహ ప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, వినుకొండ నియోజకవర్గంలో 6,273 మందికి ఎన్‌టీఆర్ గృహాలు మంజూరయ్యాయన్నారు. గుర్రపునాయుడుపాలెంలో 15 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మేదరమెట్ల పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు గంగినేని రాధాకృష్ణమూర్తి, ఎంపీడీవో పి.ఉమాదేవి, అధికారులు, టీడీపీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

యడవల్లిలో ఏపీఎండీసీ భూముల్లో కలెక్టర్ పరిశీలన

చిలకలూరిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు కేటాయించిన భూములను బుధవారం కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం పరిశీలించారు. నరసరావుపేట ఆర్డీవో హేమలత, చిలకలూరిపేట తహసీల్దార్ షేక్ హుస్సేన్ సంబంధిత భూముల వివరాలు కలెక్టరుకు వివరించారు. భూసంబంధిత రికార్డులు, కేటాయించిన సర్వే నంబర్లు, భూముల ప్రస్తుత స్థితి వంటి అంశాలను కలెక్టర్ సమీక్షించారు. అనంతరం చిలకలూరిపేట మండలం మురికిపూడి, యడవల్లి గ్రామాల దళిత రైతులు తమ సమస్యలు కలెక్టర్‌కు వివరించారు. సమస్యలను పరిశీలిస్తామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు.

గొర్రెల ఫాం పరిశీలన

చిలకలూరిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లా పరిధిలో కేంద్రం నుంచి అనుమతి లభించిన పశు సంవర్థక ప్రాజెక్టులను బ్యాంకు అధికారులు, లబ్ధిదారులతో సమన్వయం చేసుకుని వేగంగా పూర్తిచేయాలని పశు సంవర్థక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ కృతికశుక్లా బుధవారం ఆదేశించారు. చిలకలూరిపేట మండలం మురికిపూడిలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాయంతో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న గొర్రెల పెంపకం ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం సందర్శించారు.



యడవల్లిలో ఏపీఎండీసీకి కేటాయించిన భూములను పరిశీలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి

పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పల్నాడు జిల్లా వైసీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో పల్నాడు జిల్లా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ఆర్డీవో ఆఫీస్ వరకు నిరసనను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు.

● చిలకలూరిపేట: ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీమంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. వైసీపీ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొనారు. చిలకలూరిపేట తహసీల్దార్ కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు దేవినేని శంకరరావు, షేక్ దరియావలి, కందుల శ్రీకాంత్, గుత్తా వేములయ్య, కుప్పల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



నరసరావుపేటలో ర్యాలీలో పాల్గొన్న వైసీపీ జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ శ్రేణులు

● వినుకొండ టౌన్: వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నిర్మించడానికి వ్యతిరేకంగా వైసీపీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది. వైసీపీ శ్రేణులు బొల్లా నివాసం నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ సురేశ్‌కు వినతిపత్రం అందజేశారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టి 12వ తేదీన నిరసన కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చినప్పటికీ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహం చూపకపోవడంతో, పార్టీ నేతల్లో తీవ్ర నిరాశ వ్యక్తమైంది. కార్యక్రమానికి వైసీపీలోని అసమ్మతి నేతలు రాకపోవడం గమనార్హం.

ఖోఖో పోటీలలో సొలస జడ్పీ విద్యార్థుల ప్రతిభ

యడ్లపాడు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు మండలం సొలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో జట్లకు ఎంపికయ్యారు. వినుకొండలోని లయోలా పాఠశాల డివిజన్ స్థాయి అండర్-17, అండర్-14 బాలికల ఖోఖో పోటీలు, ఎంపికలు జరిగాయి. మండల స్థాయిలో జరిగిన పోటీలలో సొలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటి అండర్-17 విభాగంలో ఐదుగురు, అండర్-14 విభాగంలో ఆరుగురు విద్యార్థులు నరసరావుపేట డివిజన్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ నెల 8న వినుకొండలో జరిగిన పోటీలలో పాల్గొన్న వీరు మరోమారు సత్తా చాటారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి: ఆత్మ పీడీ

నరసరావుపేట రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ, పచ్చిరొట్ట ఎరువుల వాడకం పెంచాలని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం మండలంలోని అల్లూరివారిపాలెం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో జరిగిన రైతు శిక్షణ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి,సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువుల వాడకం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం నరసరావుపేట ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వీవీ సత్య గోపాల్, మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి, ఏఈవో కె.బ్రహ్మయ్య, జి.వెంకటేశ్వర్లు, సామంత్‌రెడ్డి, ఉడత రాఘవరావు, నడిపినేని గిరిధర్, కొల్లి వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పత్తి రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

● టీడీపీ సీనియర్ నాయకుడు కొల్లి బ్రహ్మయ్య

నరసరావుపేట రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పత్తి రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని టీడీపీ సీనియర్ నాయకుడు కొల్లిబ్రహ్మయ్య అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని కొల్లి బ్రహ్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ, రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించాలని రైతులకు సూచించారు.

ఎస్సీ కాలనీలో పారిశుధ్య పనులు

'ఆంధ్రజ్యోతి'కి స్పందన

ఈపూరు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల పంచాయతీల్లోని ఎస్సీ కాలనీల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ఆంధ్రజ్యోతిలో బుధవారం వచ్చిన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. బుధవారం కొండ్రముట్ల కొచ్చర్ల ఎస్సీ కాలనీలో డ్రైనేజీల్లోని పూడికను తొలగించి శుభ్రం చేశారు. పారిశుధ్య పనులలో పంచాయతీ సెక్రటరీలు తిరుపతయ్య, రత్నం పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై శిక్షణ

వినుకొండటౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అందుగులపాడు రైతు సేవా కేంద్రంలో రైతులకు వివిధ పంటల మీద యాజమాన్య పద్ధతులపై శిక్షణ తరగతులను నిర్వహించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ శిక్షణలో మండల వ్యవసాయాధికారి జి.వరలక్ష్మి, రిటైర్డ్ ఏడీఏ జ్యోతి ప్రసాద్ పలు విషయాలను వివరించారు. కార్యక్రమంలో ఏఈవో ఆరిఫ్, వీహెచ్ ఎ.నారాయణ, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

వినుకొండటౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. సమావేశంలో వినుకొండ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి అలాగే నియోజకవర్గ, మండల బూత్ లెవెల్ కమిటీల ఏర్పాటు గురించి చర్చించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్, వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోయపాటి రామాంజనేయులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి బోయిన ప్రసన్న కుమార్, రాష్ట్ర మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గిద్దె కరిముల్లా ఖాన్, వినుకొండ టౌన్ ప్రెసిడెంట్ నాగూర్ భాషా, పల్నాడు జిల్లా అసంఘటిత కార్మిక సంఘం అధ్యక్షుడు విజయ్ పిడుగు, వినుకొండ రూరల్ ప్రెసిడెంట్ అడపాల శ్రీనివాసరావు, సుధాకర్, కె.దేవ, బాలిరెడ్డి, స్టీవెన్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనకు సహకరించాలి: కమిషనర్ జస్వంతరావు

నరసరావుపేట రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని మునిసిపల్ కమిషనర్ జస్వంతరావు కోరారు. నరసరావుపేట పట్టణంలోని మునిసిపల్ బంగ్లాలో బుధవారం మెప్మా పరిధిలో రిసోర్స్ పర్సన్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. పట్టణంలోని వర్తక వ్యాపారులు, వినియోగదారులకు అవగాహన కలిగించేందుకు కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్, మునిసపల్ రెవెన్యూ అధికారి, స్టేట్ కో ఆర్డినేటర్ శివన్నారాయణ, జిల్లా కోఆర్డినేటర్ శివపార్వతి, తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలకు ఆపరేషన్లు

పట్టణంలోని వీధి కుక్కలను పట్టుకొని సంతానం కలగకుండా ఆపరేషన్లు నిర్వహిస్తామని మునిసిపల్ కమిషనర్ తెలిపారు. రేబిస్ వ్యాధి సోకిన కుక్కలను గుర్తించి సంరక్షణ గృహాలకు తరలిస్తామని చెప్పారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో, జనావాసాల మధ్య కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని తెలిపారు. నరసరావుపేట పట్టణ పరిధిలో ఇప్పటి వరకు 116 కుక్కలకు శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. వీధులలో కుక్కల బెడద ఎక్కువగా ఉంటే 08647-222001 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని మునిసిపల్ కమిషనర్ సూచించారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

శావల్యాపురం, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ విజిలెన్స్ విభాగం, జిల్లా ఆపరేషన్ విభాగ పర్యవేక్షక ఇంజనీర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని వేల్పూరు, ఇర్లపాడు, కొత్తలూరు, కృష్ణాపురం, శానంపూడి, గుంటుపాలెం గ్రామాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ, తనిఖీల్లో మొత్తం 56 మంది విద్యుత్ అధికారులు, 162 మంది సిబ్బంది కలసి 56 బృందాలుగా ఏర్పడి 3268 విద్యుత్ సర్వీసులను పరిశీలించామన్నారు. మొత్తం రూ. 3.12 లక్షలు అపరాధ రుసుములు విధించామన్నారు. తనిఖీలలో విజిలెన్స్ ఈఈ కరీమ్, ఆపరేషన్ ఈఈ రాంబొట్ల, డీఈఈ వెంకటేశ్వరరెడ్డి, విజిలెన్స్ డీఈఈలు శ్రీనివాసరావు, మల్లికార్జునప్రసాద్, ఆపరేషన్ ఏఈ నటరాజ్, విజిలెన్స్ ఏఈఈలు కోటేశ్వరరావు, సతీష్‌కుమార్, శివశంకర్ పాల్గొన్నారు.

ఏపీఎస్‌ఆర్‌టీసీలో అప్రెంటిస్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నరసరావుపేట టౌన్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ఆర్టీసీలో అప్రెంటీస్‌షిప్ చేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు విజయవాడ జోనల్ సిబ్బంది శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ వి.నీలిమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో ఐటీఐలో ఉత్తీర్ణులైన ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15 నుంచి 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ అప్రెంటిస్‌షిప్ ఇండియా డాట్ జీవోవీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో జిల్లాల వారీగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఐటీఐ మార్కులు, సీనియారిటీ ప్రకారం అప్రెంటిస్‌కు అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. మరింత సమాచారం కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఏపీఎస్ఆర్‌టీసీ డాట్ ఏపీ.జీవోవీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో రిక్రూట్‌మెంట్స్‌లో చూడాలన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి

నరసరావుపేట లీగల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లాల్ బహదూర్ కూరగాయల మార్కెట్ వద్ద ఫ్లైఓవర్ దిగువన గుర్తు తెలియని మహిళ రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని బుధవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు నరసరావుపేట రైల్వే ఎస్ఐ రాజమోహన్ తెలిపారు. ఘటనా స్థలంలో ఆధార్ కార్డు లభించిందని అందులో సంతమాగులూరు మండలం ఏల్చూరి గ్రామానికి చెందిన పోలిశెట్టి మహాలక్ష్మి అడ్రస్ ఉందన్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించామన్నారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాల ద్వారా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వరిలో ఎలుకల నివారణకు మందు పంపిణీ

నరసరావుపేట రూరల్, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పమిడిపాడులో వరిపంటలో ఎలుకల నివారణకు రైతులకు మందును పంపిణీ చేశారు. ఎలుకల బారి నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులకు మందును పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కంచేటి ప్రసాద్, వ్యవసాయశాఖ అధికారులు, పాల్గొన్నారు.



అసిస్ట్ వృద్ధాశ్రమంలోని వృద్ధులతో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

అసిస్ట్ సంస్థను సందర్శించిన మంత్రి నిమ్మల

చిలకలూరిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక సేవా సంస్థ అసిస్ట్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి,సేవా కార్యక్రమాలను జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం పరిశీలించారు. పట్టణంలోని అసిస్ట్ సంస్థను ఆయన సందర్శించారు. సంస్థలో ఉన్న వృద్ధాశ్రమం నిర్వహణ తీరును, వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలను,సేవలను ప్రత్యక్షంగా చూశారు. అసిస్ట్ సంస్థ చేస్తున్న నిస్వార్థ కృషిని, సమాజానికి అందిస్తున్న సేవలను నిమ్మల రామానాయుడు ప్రశంసించారు. కార్యక్రమంలో సంస్థ అధినేత డాక్టర్ జె.రంగారావు, అసోసియేట్ డైరెక్టర్లు, జె.కృష్ణహరీష్, ఎం.విష్ణుప్రియ, ఎంఎస్ఆర్‌సీ మూర్తి, డిప్యూటీ డైరెక్టర్లు పి.రవిబాబు, ఎంవీ రామారావు పాల్గొన్నారు.

ఐక్యతతో మెలుగుదాం: ప్రత్తిపాటి పిలుపు

చిలకలూరిపేట, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): పదవులు ఉన్నా లేకున్నా ఐక్యత చాలా ముఖ్యమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం అన్నారు. స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి టీడీపీ మండల, క్లస్టర్, బూత్, యూనిట్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయా కమిటీలకు ఎన్నికైన వారిని శాలువాలతో సత్కరించారు. నియోజకవర్గ పరిశీలకురాలు దాసరి ఉషారాణి పాల్గొన్నారు.

బండారుపల్లి తీరుపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

నాదెండ్ల, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న బండారుపల్లి సత్యనారాయణకు వ్యతిరేకంగా మండలంలోని పలు గ్రామాల నాయకులు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఎదుట గళం విప్పారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు ఉదయం చిలకలూరిపేట పట్టణంలో నివాసం ఉంటున్న పత్తిపాటి పుల్లారావును బుధవారం ఉదయం కలసి సత్యనారాయణకు మళ్ళీ అధ్యక్ష పదవి ఇవ్వటం సమంజసం కాదని స్పష్టం చేశారు. పత్తిపాటిని కలసిన వారిలో వజ్జే సింగయ్య, దగ్గుమల్లి సాంబశివరావు, రాఘవయ్య, నెల్లూరి పూర్ణయ్య, భవనం శ్రీనివాసరెడ్డి, జంపని లక్ష్మీనారాయణ, ఖాజా మొహిద్దీన్, యాసిన్, యలమందయ్య, నార్నె సాంబయ్య, అశోక్, అల్లం సాంబయ్య, సదా తదితరులు ఉన్నారు.

బధిరుల పాఠశాలకు బియ్యం వితరణ

● ఈపూరు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడి ఉదారం



బియ్యంను అందజేస్తున్న దాత పల్లెపు శ్రీను

వినుకొండ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలో ఉన్న సెయింట్ ఆన్స్ ఉషోదయ బధిరుల పాఠశాలకు ఈపూరు మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు పల్లెపు శ్రీను 75 కిలోల బియ్యం, కాస్మోటిక్స్‌ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల నిర్వాహకురాలు నిర్మల జ్యోతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.